RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :264 సోమవారం ,జనవరి 19, 2026, పేజీలు -20 వెల :5/-

# మీరు, మీరు చూసుకోండి...

## మా మంత్రుల జోలికి రావొద్దు: మీడియాకు రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్



- మీడియా సంస్థల మధ్య గొడవలుంటే తలుపులు మూసుకొని కొట్టుకోవాలన్న సీఎం రేవంత్
- మంత్రులను బద్నాం చేయవద్దు, రాసేముందు తన వివరణ తీసుకోవాలని సూచన
- సింగరేణి టెండర్లలో అవినీతికి తావులేదు, అనుభవం ఉన్నవారికే కాంట్రాక్టులు అని స్పష్టం
- అయోధ్యలా భద్రాచలాన్ని అభివృద్ధి చేస్తామని హామీ, బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు
- ఖమ్మంలో రూ.362 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా సంస్థలపై తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. తమ మంత్రుల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వార్తలు రాయవద్దని, మీడియా సంస్థల మధ్య ఏవైనా గొడవలుంటే తలుపులు మూసుకుని కొట్టుకోండి అని ఘాటుగా వ్యాఖ్యానించారు. సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులో కుంభకోణం జరిగిందంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏదులాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, “మీకు గొడవలుంటే మీరు, మీరు చూసుకోండి. మా మంత్రుల జోలికి మాత్రం రావొద్దు. ఏదైనా రాసేముందు -మిగతా2లో




## హెచ్-1బీ వీసా గురించి తెలుసు... మరి ఆర్-1 వీసా ఏంటి?

### అమెరికా వెళ్లే మత కార్యకర్తలకు శుభవార్త

-ఆర్-1 వీసాపై కీలకమైన ‘కూలింగ్ ఆఫ్‘ పీరియడ్ తొలగింపు
-ఏడాది విదేశాల్లో ఆగాలన్న నిబంధనకు స్వస్తి చెప్పిన ప్రభుత్వం
-పాస్టర్లు, పూజారులు, ఇమామ్‌లకు వర్తించే ఆర్-1 వీసా ఇది
-మత సంస్థల్లో నిరంతరాయ సేవలకు మార్గం సుగమం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అమెరికా వెళ్లాలంటే చాలామందికి ముందుగా గుర్తొచ్చేది హెచ్-1బీ వీసా. ఐటీ నిపుణులు, ఇతర ఉద్యోగులకు ఇది సుపరిచితం. కానీ, అమెరికాలో మతపరమైన సేవలు అందించే వారి కోసం ప్రత్యేకంగా ‘ఆర్-1‘ వీసా ఉందని చాలా తక్కువ మందికి తెలుసు. ఇప్పుడు ఈ ఆర్-1 వీసాకు సంబంధించి అమెరికా ప్రభుత్వం ఒక కీలకమైన, ప్రయోజనకరమైన మార్పు చేసింది. మతపరమైన కార్యకర్తలకు ఊరటనిస్తూ ఒక ముఖ్య నిబంధనను తొలగించింది. ఆర్-1 అనేది ఒక నాన్-ఇమ్మిగ్రెంట్ వీసా. అమెరికాలోని చర్చిలు, ఆలయాలు, మసీదులు, సినగాగ్‌లు, -మిగతా2లో

# ఆస్తుల సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదు



మీడియా కథనాల నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్న మంత్రి భట్టి విక్రమార్క 2

- నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఓ పత్రికలో అడ్డగోలు రాతలంటూ ఫైర్
- కట్టుకథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదన్న డిప్యూటీ సీఎం
- ప్రభుత్వ వనరులు ప్రజలకు సమానంగా పంచడమే తన లక్ష్యమని వెల్లడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కట్టుకథలు, పిట్ట కథలు అల్లి ప్రజలను మభ్య పెట్టేలా కథనాలు ప్రచురిస్తే భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదంటూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఓ పత్రికపై మండిపడ్డారు.నైనీ బొగ్గు గనుల టెండర్ల వ్యవహారంలో ... మిగతా2లో

# గల్లాపెట్టె నింపిన సంక్రాంతి..

- సంక్రాంతి పండుగతో టీజీఎస్ఆర్టీసీకి భారీ లాభాలు
- కేవలం ఐదు రోజుల్లోనే రూ. 67.40 కోట్ల రికార్డు ఆదాయం
- పండుగ రద్దీ కోసం 6,431 ప్రత్యేక బస్సుల ఏర్పాటు
- తిరుగు ప్రయాణాల కోసం కూడా కొనసాగుతున్న ప్రత్యేక సర్వీసులు
- ఆర్థిక కష్టాల్లో ఉన్న సంస్థకు ఈ ఆదాయం పెద్ద ఊరట

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సంక్రాంతి పండుగ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు (TGSRTC) కాసుల వర్షం కురిపించింది. పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని ముందుగానే అంచనా వేసి పక్కా ప్రణాళికతో వ్యవహరించిన ఆర్టీసీ యాజమాన్యం, కేవలం ఐదు రోజుల్లోనే రికార్డు స్థాయిలో ఆదాయం సాధించింది. ఈ నెల 9 నుంచి 13వ తేదీ మధ్య సంస్థకు టికెట్ల విక్రయం ద్వారా ఏకంగా రూ. 67.40 కోట్ల ఆదాయం సమకూరింది. మిగతా2లో




## వెంకన్న మీద ఒట్టేసి లక్కీడ్రా పేరిట మోసం...

రూ.399 కడితే ఫార్చ్యూనర్ కారు ఇస్తామంటూ ప్రచారం -సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు ప్రవీణ్, మహేందర్‌పై ఆరోపణలు
-హైదరాబాద్ పంజాగుట్ట పీఎస్‌లో ఐటీ చట్టం కింద కేసు నమోదు -తిరుమల ప్రాంగణంలో ప్రచారం చేశారని ఫిర్యాదులో వెల్లడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తిరుమల శ్రీవారి సన్నిధి సాక్షిగా కొందరు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు భారీ మోసానికి పాల్పడుతున్నారంటూ బీజేపీ నాయకురాలు, నటి కరాటే 2

# ముఖ్యమంత్రివా..? ముఠా నాయకుడివా..?



-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం
-బీఆర్ఎస్ జెండా గద్దెలు కూల్చాలన్నారంటూ తీవ్ర ఆగ్రహం
-శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా సీఎం వ్యాఖ్యలున్నాయని ఆరోపణ
-సీఎం రేవంత్‌పై చర్యలు తీసుకోవాలని డీజీపీని డిమాండ్ చేసిన కేటీఆర్
-పాత బాస్ ఆదేశాలతోనే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ జెండా గద్దెలను ధ్వంసం చేయాలంటూ సీఎం మాట్లాడడం ఏంటంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి, హోంమంత్రి పదవుల్లో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. “ముఖ్యమంత్రివా లేక ముఠా నాయకుడివా?“ అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. -మిగతా2లో

## విజయవాడ-హైదరాబాద్ హైవేపై పెరిగిన రద్దీ



-సంక్రాంతి ముగియడంతో పల్లెల నుంచి పట్టణాల బాట పట్టిన ప్రజలు
-టోల్ ప్లాజాలు, కూడళ్ల వద్ద ట్రాఫిక్‌ను క్రమబద్దీకరిస్తున్న పోలీసులు 2

# మెదక్‌లో దారుణం

## రూ.22 కోసం స్నేహితుడి దారుణ హత్య..

-మద్యం మత్తులో స్నేహితుడిని చంపేసిన వలస కూలీ
-తలని చెట్టుకేసి కొట్టి, బండరాయితో మోది కిరాతకంగా చంపిన నిందితుడు
-పోలీసుల ఎదుట నేరం అంగీకరించి లొంగిపోయిన నిందితుడు మహేశ్




2

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మెదక్ జిల్లాలో అత్యంత దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. కేవలం 22 రూపాయల బాకీ కోసం ఓ వ్యక్తి తన స్నేహితుడిని కిరాతకంగా హత్య

## ట్రంప్ తీరుకు వ్యతిరేకంగా ఈయూ దేశాల ఎమర్జెన్సీ మీటింగ్!



-ఈయూ దేశాలపై టారిఫ్ లు విధించడాన్ని తీవ్రంగా తప్పుబట్టిన నేతలు
-అమెరికా, ఈయూల సంబంధాలపై ప్రభావం పడుతుందని ఆందోళన
-డెన్మార్క్ సైనిక విన్యాసాలకు మద్దతు పలికిన ఈయూ నేతలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గ్రీన్ లాండ్ ను అమెరికాలో కలిపేసుకోవాలన్న తన అభీష్టాన్ని వ్యతిరేకిస్తున్నాయని ఈయూ కూటమిలోని 8 దేశాలపై డొనాల్డ్ ట్రంప్ తాజాగా 10 శాతం టారిఫ్ లు విధించారు. అయితే, ఈ నిర్ణయాన్ని ఈయూ చీఫ్ లు తప్పుబట్టారు. ట్రంప్ బెదిరింపు సుంకాలపై తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తాజా పరిణామాల నేపథ్యంలో యురోపియన్ యూనియన్ (ఈయూ) దేశాల అత్యవసర భేటీకి పిలుపునిచ్చారు. ఈ మేరకు యురోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాండెర్ లాన్, యురోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా సంయుక్తంగా ఓ ప్రకటన జారీ చేశారు. ట్రంప్ ప్రతిపాదిత సుంకాలు సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఈయూ యూఎస్ -మిగతా2లో

## ఆస్తుల సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదు

**-మొదటిపేజీ తరువాయి:** ప్రజాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్తుల సంపాదన కోసమో, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకో రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తులను, వనరులను ప్రజలకు సమానంగా పంచడమే తన లక్ష్యమని ఆయన చెప్పారు. "నైనీ బొగ్గు బ్లాక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టెండర్లు పిలవాలని సింగరేణి సంస్థకు సూచించాం. టెండర్లను పిలిచింది సింగరేణి సంస్థే తప్ప మంత్రి కాదు. గనులు ఉన్న ప్రాంతం క్లిష్టమైనది కావడంతో ఫీల్డ్ విజిట్ నిబంధన తప్పనిసరి. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ ఇలాంటి నిబంధనలు ఉన్నాయి. సింగరేణి ప్రజల ఆస్తి.. బొగ్గు గనులు ప్రజల ఆత్మగౌరవం. గద్దలు, దోపిడీదారులు, వ్యవస్థీకృత నేరగాళ్ల నుంచి తెలంగాణ ఆస్తులను కాపాడతాను. మీడియా సంస్థల మధ్య ఉన్న విషయాల్లోకి ప్రజాప్రతినిధులను లాగొద్దు. వ్యక్తిత్వాన్ని హననం చేసే కథనాలు రాసే అధికారం ఎవరికీ లేదు. ఆ మీడియా కథనంలో నా పేరును అనవసరంగా తీసుకువచ్చారు. ఆ పత్రికలో వచ్చిన కథనం వెనుక రాజకీయ ఉద్దేశం ఏమిటో తెలిశాక పూర్తి వివరాలు వెల్లడిస్తా. వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై ఉన్న కోపాన్ని ఆయన సన్నిహితుడినైన నాపై చూపిస్తున్నారు. నాయకుల మధ్య విభేదాలు సృష్టించేందుకు కట్టుకథలు రాశారు. ఈ కట్టుకథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు" అని భట్టి విక్రమార్క అన్నారు.

## గల్లాపెట్టె నింపిన సంక్రాంతి..

**-మొదటిపేజీ తరువాయి:** సగటున రోజుకు సుమారు రూ. 13.48 కోట్ల చొప్పున ఆర్జించడం విశేషం. ఈ ఏడాది సంక్రాంతి సెలవులకు తోడుగా వారాంతపు శని, ఆదివారాలు రావడంతో హైదరాబాద్ నుంచి సొంత ఊళ్లకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులతో బస్సులు కిక్కిరిసిపోయాయి. ఈ రద్దీని తట్టుకునేందుకు టీజీఎస్ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా 6,431 ప్రత్యేక బస్సులను నడిపింది. సాధారణ రోజులతో పోలిస్తే ఈ స్పెషల్ సర్వీసుల ద్వారానే రోజుకు అదనంగా రూ. 2.70 కోట్ల ఆదాయం వచ్చింది. ప్రైవేటు ట్రావెల్స్ అధిక ఛార్జీలు వసూలు చేస్తాయనే భావన, ఆర్టీసీలో సురక్షిత ప్రయాణం వంటి కారణాలతో ప్రజలు ప్రభుత్వ బస్సులకే మొగ్గు చూపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం అమలవుతున్నప్పటికీ, పండుగ సీజన్‌లో పెయిడ్ ప్రయాణికుల సంఖ్య భారీగా పెరగడం సంస్థకు ఆర్థికంగా కలిసొచ్చింది. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టీజీఎస్ఆర్టీసీకి ఈ ఆదాయం గొప్ప ఊరటనిచ్చింది. పండుగ ముగియడంతో తిరుగు ప్రయాణాల కోసం కూడా ఆర్టీసీ భారీ ఏర్పాట్లు చేసింది. తెలంగాణలోని వివిధ జిల్లాలతో పాటు ఏపీ నుంచి హైదరాబాద్‌కు వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రధాన కూడళ్లలో పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసింది. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బస్సుల లభ్యతపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారు. ఈ పండుగ సీజన్‌లో వచ్చిన ఆదాయంతో భవిష్యత్తులో మరిన్ని ఆధునిక బస్సులను ప్రవేశపెట్టేందుకు రవాణా శాఖ యోచిస్తోంది.

## వెంకన్న మీద ఒట్టేసి లక్కీ డ్రా పేరిట మోసం...

**-మొదటిపేజీ తరువాయి:** తిరుమల శ్రీవారి సన్నిధి సాక్షిగా కొందరు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు భారీ మోసానికి పాల్పడుతున్నారంటూ బీజేపీ నాయకురాలు, నటి కరాటే కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. లక్కీ డ్రా పేరుతో ప్రజల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు దాఖలు చేశారు. వివరాల్లోకి వెళితే, ప్రవీణ్ కాస, సిద్ధమోని మహేందర్ అనే ఇద్దరు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు ఈ మోసానికి పాల్పడుతున్నారని కరాటే కల్యాణి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేవలం ₹399 చెల్లిస్తే లక్కీ డ్రాలో ఫార్చ్యూనర్ కారు, ఐఫోన్, టీవీ, బైక్ వంటి ఖరీదైన బహుమతులు గెలుచుకోవచ్చని వీరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా, అత్యంత పవిత్రమైన తిరుమల ఆలయ ప్రాంగణాన్ని ఈ మోసపూరిత ప్రచారానికి వాడుకున్నారని, ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లక్కీ డ్రా ద్వారా ఇప్పటికే నిందితులు ప్రజల నుంచి కోట్లాది రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. కరాటే కల్యాణి ఫిర్యాదు ఆధారంగా పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులపై ఐటీ చట్టం 2008లోని సెక్షన్ 318(4), సెక్షన్ 66 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## విజయవాడ-హైదరాబాద్ హైవేపై పెరిగిన రద్దీ

**-మొదటిపేజీ తరువాయి:** సొంత గ్రామాల్లో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్న ప్రజలు తిరుగు ప్రయాణాలు ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు బయలుదేరడంతో ప్రధాన నగరాల బస్ స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్ కాంప్లెక్స్‌లలో భారీ రద్దీ నెలకొంది. ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా ఉన్న మార్గాల్లో ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ప్రత్యేక బస్సుల్లో కూడా సాధారణ ఛార్జీలే వసూలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రయాణికులు ఆర్టీసీ సేవలను ఎక్కువగా వినియోగించుకుంటున్నారు. మరోవైపు పల్లెల నుంచి నగరాల వైపు ప్రజలు భారీగా కార్లలో పయనమవ్వడంతో విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ వై – జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. సర్వీస్ రోడ్లకు మరమ్మతులు చేపట్టి, తాత్కాలిక రహదారులు ఏర్పాటు చేయడంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. అయితే ఎన్‌హెచ్ – 65పై చిట్యాల, పెద్దకాపర్తి, చౌటుప్పల్ ప్రధాన కూడళ్లలో వాహనాలు బారులు తీరాయి. శనివారం రాత్రి కొర్లపహాడ్, పంతంగి టోల్ ప్లాజాల వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. టోల్ గేట్లు, కీలక ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను పోలీసులు క్రమబద్ధీకరిస్తున్నారు. నల్గొండ జిల్లా చిట్యాల వద్ద రద్దీ మరింత ఎక్కువగా కనిపించింది. వేల సంఖ్యలో కార్లు, ఇతర వాహనాలు బారులు తీరడంతో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పోలీసులు వాహనాలను చిట్యాల నుంచి కుడివైపు సింగిల్ రోడ్డులో భువనగిరి మీదుగా హైదరాబాద్ వైపుకు మళ్లించారు. వాహనాల సంఖ్య పెరిగినా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు డ్రోన్ కెమెరాలు, సీసీటీవీల సహాయంతో ట్రాఫిక్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

## మెదక్‌లో దారుణం...రూ.22 కోసం స్నేహితుడి దారుణ హత్య..

**-మొదటిపేజీ తరువాయి:** మెదక్ జిల్లాలో అత్యంత దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. కేవలం 22 రూపాయల బాకీ కోసం ఓ వ్యక్తి తన స్నేహితుడిని కిరాతకంగా హత్య చేశాడు. చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో పండుగ పూట జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మద్యం మత్తులో విచక్షణ కోల్పోవడం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. యూపీకి చెందిన మహ్మద్ సిరాజ్, మహేశ్ కుమార్ వర్మ బతుకుదెరువు కోసం అనంతసాగర్ గ్రామంలో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఇద్దరూ కలిసి మద్యం సేవించారు. ఆ సమయంలో గతంలో సిరాజ్ ఇవ్వాల్సిన రూ.22 బాకీ గురించి మహేశ్ ప్రస్తావించాడు. ఈ చిన్న విషయం కాస్తా ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. మద్యం మత్తులో ఉన్న మహేశ్ తీవ్ర ఆగ్రహానికి గురై సిరాజ్‌పై దాడికి పాల్పడ్డాడు. సిరాజ్ తలను సమీపంలోని చెట్టుకు బలంగా కొట్టి, అనంతరం అక్కడే ఉన్న బండరాయితో తలపై మోదాడు. ఈ దాడిలో తలకు తీవ్ర గాయాలైన సిరాజ్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ఇద్దరూ ప్రాణ స్నేహితుల్లా మెలిగేవారని, ఇంత చిన్న కారణానికి హత్య జరగడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసిందని స్థానికులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న చేగుంట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడు మహేశ్ కుమార్ వర్మ తన నేరాన్ని అంగీకరించడంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రూ.22 కోసం ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరొకరు జైలు పాలు కావడం వారి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

# మీరు, మీరు చూసుకోండి...

**-మొదటిపేజీ తరువాయి:** ఏదైనా రాసేముందు నన్ను వివరణ అడగండి, నేను ఎప్పుడైనా అందుబాటులో ఉంటాను. అంతేకానీ మా మంత్రులను బద్నాం చేయొద్దు. వారిపై వార్తలు వస్తే నా గౌరవానికి భంగం కలుగుతుంది" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు మీడియా సంస్థల మధ్య వివాదం నడుస్తోందన్న ప్రచారం నేపథ్యంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. బీఆర్ఎస్ నేతలు బలపడేలా తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఆ రెండు మీడియా సంస్థలకు హితవు పలికారు. అనంతరం సింగరేణి అంశంపై మాట్లాడుతూ, కొన్ని పత్రికలు బొగ్గు మాయమైందని, కుంభకోణం జరిగిందని అసత్యాలు రాస్తున్నాయని విమర్శించారు. "సింగరేణి టెండర్లను అనుభవం ఉన్న సంస్థలకే ఇస్తాం. ఇందులో ఏ మాత్రం అవినీతికి తావు లేదు. మా రెండేళ్ల పాలనలో ఎలాంటి అవకతవకలు జరగలేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా నుంచే తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని గుర్తు చేసుకున్న రేవంత్, జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా రూ.362 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, ఆ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డు పొందాలంటే ఎవరో ఒకరు చనిపోవాల్సిన దుస్థితి ఉండేదని, కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందని తెలిపారు. ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం ఇస్తే, తాము ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని, వైఎస్ఆర్ ఉచిత విద్యుత్ స్ఫూర్తితో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నామని వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను పేదలకు కేటాయించామని చెప్పారు. భద్రాచలం అభివృద్ధిపై మాట్లాడుతూ, కేసీఆర్ రూ.100 కోట్లు ఇస్తానని మాట తప్పారని, తమ ప్రభుత్వం భూసేకరణ పూర్తి చేసి అయోధ్య తరహాలో భద్రాద్రిని అద్భుతంగా తీర్చిదిద్దుతుందని హామీ ఇచ్చారు. మంత్రులంతా సమన్వయంతో పనిచేస్తున్నారని, రాబోయే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# హెచ్-1బీ వీసా గురించి తెలుసు... మరి ఆర్-1 వీసా ఏంటి?

**-మొదటిపేజీ తరువాయి:**

**ఇంతకీ ఏంటి ఈ ఆర్-1 వీసా?**

ఆర్-1 అనేది ఒక నాన్-ఇమ్మిగ్రెంట్ వీసా. అమెరికాలోని చర్చిలు, ఆలయాలు, మసీదులు, సినగాగ్‌లు, ఇతర మతపరమైన లాభాపేక్షలేని సంస్థల్లో పనిచేయడానికి విదేశీయులకు దీన్ని జారీ చేస్తారు. పాస్టర్లు, పూజారులు, రబ్బీలు, ఇమామ్‌లు, నన్‌లు వంటి మత నాయకులు, కార్యకర్తలు ఈ వీసా కింద అమెరికాలో పనిచేయడానికి అర్హులు. సాధారణంగా ఈ వీసాపై గరిష్ఠంగా 5 సంవత్సరాల వరకు అమెరికాలో ఉండవచ్చు.

**తొలగించిన నిబంధన ఏంటి?**

ఇంతకాలం ఆర్-1 వీసాపై గరిష్ఠంగా ఐదేళ్లు అమెరికాలో ఉన్నవారు, ఆ గడువు ముగిశాక తప్పనిసరిగా తమ దేశానికి తిరిగి వెళ్లి, కనీసం ఒక సంవత్సరం పాటు అక్కడే ఉండాలి. దీనినే 'కూలింగ్-ఆఫ్' పీరియడ్ అనేవారు. ఈ నిబంధన వల్ల అనేక మత సంస్థలు, ముఖ్యంగా వలస సమాజాలకు చెందిన చిన్న సంస్థలు సిబ్బంది కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవి. ఈ సమస్యను పరిష్కరించేందుకు అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ (ఐఎస్‌ఏ) ఈ 'కూలింగ్-ఆఫ్' నిబంధనను పూర్తిగా తొలగించింది. జనవరి 2026 నుంచి అమల్లోకి వచ్చిన ఈ కొత్త నిబంధన ప్రకారం, ఐదేళ్ల గడువు ముగిశాక దేశం విడిచి వెళ్లినా, ఏడాది పాటు ఆగాల్సిన అవసరం లేకుండానే వెంటనే కొత్త ఆర్-1 వీసా కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

**అర్హతలు, దరఖాస్తు విధానం**

ఈ వీసా పొందాలంటే దరఖాస్తుదారుడు అమెరికాలోని గుర్తింపు పొందిన లాభాపేక్షలేని మత సంస్థలో కనీసం రెండేళ్లుగా సభ్యుడై ఉండాలి. వారానికి సగటున కనీసం 20 గంటలు పనిచేయాల్సి ఉంటుంది. కేవలం పరిపాలన లేదా క్లరికల్ పనులు చేసేవారికి ఇది వర్తించదు. స్పాన్సర్ చేసే సంస్థ ముందుగా అమెరికా పౌరసత్వ, వలస సేవల విభాగం (USCIS)లో ఫారం ×-129 పిటిషన్ దాఖలు చేయాలి. పిటిషన్ ఆమోదం పొందాక, దరఖాస్తుదారుడు తమ దేశంలోని అమెరికా రాయబార కార్యాలయంలో వీసా ఇంటర్వ్యూకు హాజరుకావాలి. ఈ వీసా మొదట 30 నెలల కాలానికి జారీ చేస్తారు, ఆ తర్వాత మరో 30 నెలలు పొడిగించుకోవచ్చు. ఈ కొత్త మార్పు వల్ల అమెరికాలోని వివిధ మత సమాజాలకు చెందిన సంస్థలు నాయకత్వ లోటు లేకుండా తమ సేవలను నిరంతరాయంగా కొనసాగించడానికి వీలు కలుగుతుంది. ఈబీ-4 వీసాల బ్యాక్‌లాగ్‌ల నేపథ్యంలో ఈ నిర్ణయం మత కార్యకర్తలకు, వారిపై ఆధారపడిన సమాజాలకు గొప్ప ఊరటనిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఆర్-1 వీసాపై ఉన్నవారి కుటుంబ సభ్యులు (భార్య/భర్త, 21 ఏళ్ల లోపు పిల్లలు) ఆర్-2 వీసాపై అమెరికాలో ఉండొచ్చు, కానీ వారికి పనిచేసే అనుమతి ఉండదు.

# మీడియా కథనాల నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్న మంత్రి భట్టి విక్రమార్క

**-నైనీ బొగ్గు గని మైనింగ్ టెండర్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన భట్టి**
**-కొత్తగా టెండర్లు పిలవాలని సింగరేణి యాజమాన్యానికి ఆదేశం**
**-తనపై వచ్చిన ఆరోపణలు కట్టుకథలని తీవ్రంగా ఖండన**
**-దివంగత నేత వైఎస్‌తో ఉన్న స్నేహం వల్లే కొందరు టార్గెట్ చేస్తున్నారని వ్యాఖ్య**
**-టెండర్ నిబంధనలు సింగరేణి నిర్ణయిస్తుందని, మంత్రి కాదని స్పష్టీకరణ**

తనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. నైనీ కోల్ బ్లాక్ మైనింగ్ టెండర్‌ను రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (రాజజూ) యాజమాన్యాన్ని ఆదేశించినట్లు ఆదివారం ప్రకటించారు. ప్రభుత్వ రంగ సంస్థలకు కేంద్రం నిర్దేశించిన నిబంధనల ప్రకారమే కొత్తగా టెండర్లు పిలవాలని స్పష్టం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. నైనీ కోల్ బ్లాక్ టెండర్ ప్రక్రియలో తన పాత్ర ఉందంటూ ఒక తెలుగు టీవీ ఛానెల్, పత్రికలో వచ్చిన కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఇలాంటి కట్టుకథలు ప్రచురించారని ఆరోపించారు. ఇంకా ఎవరూ పాల్గొనని టెండర్ విషయంలో తమను ఎలా నిందిస్తారని కంపెనీ యాజమాన్యం తన దృష్టికి తెచ్చిందని వివరించారు. టెండర్ నిబంధనలను రూపొందించేది సింగరేణి యాజమాన్యమే తప్ప మంత్రి కాదన్న కనీస అవగాహన కూడా లేకుండా కథనాలు రాశారని విమర్శించారు. కాగా, ఒడిశాలోని నైనీ బొగ్గు గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ దాదాపు దశాబ్దం క్రితం సింగరేణికి కేటాయించింది. గతేడాది ఏప్రిల్‌లో ఈ గనిలో బొగ్గు ఉత్పత్తిని భట్టి విక్రమార్క ప్రారంభించారు. సింగరేణి చరిత్రలో తెలంగాణ వెలుపల ఉత్పత్తి ప్రారంభించిన తొలి గని ఇదే కావడం గమనార్హం.

# ముఖ్యమంత్రివా..? ముఠా నాయకుడివా..?

**-మొదటిపేజీ తరువాయి:** రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను మరిచి, అసాంఘిక చర్యలను ప్రోత్సహించేలా మాట్లాడటం ద్వారా సీఎం తన స్థాయిని దిగజార్చుకున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజల గుండెల్లో గులాబీ జెండాకు ఉన్న స్థానాన్ని చూసి ముఖ్యమంత్రికి మైండ్ బ్లాక్ అయినట్లుందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని, తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే సీఎంకు మతిభ్రమించిందని, ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని అన్నారు. సోషల్ మీడియాలో చిన్న పోస్టు పెడితేనే కేసులు పెట్టి అరెస్టులు చేసే పోలీసు శాఖ, ఇప్పుడు నేరుగా హింసను ప్రేరేపించేలా మాట్లాడిన ముఖ్యమంత్రిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర డీజీపీ తక్షణమే స్పందించి, సీఎంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉంటూ రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ పాట పాడటం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కేటీఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా తన పాత బాస్ ఆదేశాల మేరకే తెలంగాణ జలహక్కులను కాలరాశారని, నేటి వ్యాఖ్యలతో ఆయన నిజస్వరూపం బట్టబయలైందని అన్నారు. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని అర్థం కావడంతోనే, దాని నుంచి బయటకు దూకేందుకు రేవంత్ రంగం సిద్ధం చేసుకుంటున్నారని విమర్శించారు. ఒకవైపు బీజేపీతో చీకటి ఒప్పందాలు, మరోవైపు టీడీపీని రాష్ట్రంపై రుద్దే ప్రయత్నాలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని హెచ్చరించారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణకు ద్రోహం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ట్రంప్ తీరుకు వ్యతిరేకంగా ఈయూ దేశాల ఎమర్జెన్సీ మీటింగ్!

**-మొదటిపేజీ తరువాయి:** గ్రీన్ లాండ్ ను అమెరికాలో కలిపేసుకోవాలన్న తన అభీష్టాన్ని వ్యతిరేకిస్తున్నాయని ఈయూ కూటమిలోని 8 దేశాలపై డొనాల్డ్ ట్రంప్ తాజాగా 10 శాతం టారిఫ్ లు విధించారు. అయితే, ఈ నిర్ణయాన్ని ఈయూ చీఫ్ లు తప్పుబట్టారు. ట్రంప్ బెదిరింపు సుంకాలపై తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తాజా పరిణామాల నేపథ్యంలో యురోపియన్ యూనియన్ (ఈయూ) దేశాల అత్యవసర భేటీకి పిలుపునిచ్చారు. ఈ మేరకు యురోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాండెర్ లాన్, యురోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా సంయుక్తంగా ఓ ప్రకటన జారీ చేశారు. ట్రంప్ ప్రతిపాదిత సుంకాలు సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఈయూ యూఎస్ సంబంధాలకు తీవ్ర విఘాతం కలిగిస్తాయని ఇందులో వారు హెచ్చరించారు. పరస్పర సహకారం తప్పనిసరిగా మారిన పరిస్థితుల్లో ఈ ధోరణి ఇరువైపులా నష్టం చేకూరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ సుంకాలు ట్రాన్స్ అట్లాంటిక్ సంబంధాలను దెబ్బతీస్తాయని, వాణిజ్య అడ్డంకులకు ఊతమిస్తాయని చెప్పారు. 'యూరప్ ఐక్యంగా, సమన్వయంతో మరియు దాని సార్వభౌమత్వాన్ని నిలబెట్టుకోవడానికి కట్టుబడి ఉంటుంది' అంటూ ఈయూ చీఫ్ లు ట్వీట్ చేశారు. మిత్రదేశాలతో కలిసి డెన్మార్క్ ఇటీవల గ్రీన్‌ల్యాండ్‌లో నిర్వహించిన సైనిక విన్యాసాలను కూడా వారు సమర్థించారు. ఆర్కిటిక్ ప్రాంతంలో భద్రతను పెంచడమే ఈ విన్యాసం ఉద్దేశమని స్పష్టం చేశారు. ఇది ఏ దేశానికీ వ్యతిరేకం కాదని తెలిపారు. డెన్మార్క్‌కు పూర్తి మద్దతు ప్రకటిస్తూ చర్చల ప్రాముఖ్యతను ఈయూ గుర్తుచేసింది. ఈ విషయంపై ఉర్సులా వాండెర్ లాన్ ఎక్స్ లో స్పందిస్తూ.. ప్రాదేశిక సమగ్రత మరియు సార్వభౌమాధికారం అంతర్జాతీయ చట్టం యొక్క ప్రాథమిక సూత్రాలని చెప్పారు. ఇవి యూరప్ తో పాటు మొత్తం అంతర్జాతీయ సమాజానికి అవసరమన్నారు. నాటో ద్వారా ఆర్కిటిక్‌లో శాంతి మరియు భద్రతపై మా ఉమ్మడి అట్లాంటిక్ ఆసక్తిని మేము నిరంతరం నొక్కిచెప్పామని వాండెర్ లాన్ పేర్కొన్నారు.

# వాలీ బాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యేమెచ్చా

తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 18

అశ్వారావుపేట(నియోజకవర్గం),దమ్మపేట(మండలం ), గోపాలపురం(గ్రామం)లో గోపాలపురం, గుర్వాయిగూడెం, జమేధారుబంజరు గ్రామాల యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీ బాల్ టోర్నమెంట్ కి లిఅశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని వాలీ బాల్ ఆడి అందరినీ ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు అనేవి మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి అనీ, ప్రతీ ఒక్కరూ





క్రీడల్లో రాణించాలని అధికారం ఉన్నా లేకున్నా క్రీడల విషయంలో యువతకు ఎప్పుడూ తన పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుత్ రావు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దారా యుగంధర్, సోయం వీరభద్రం, మన్నెం అప్పారావు, పాశం ప్రసాద్, యార్లగడ్డ శ్రీను, అశోక్, ఏసు, శ్రీను, రాంబాబు, పిట్టల నవీన్, పానుగంటి గణేష్, లక్కీ, నాని, తదితరులు ఉన్నారు.

# విద్యా హక్కుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వాలు కఠినంగా అమలు చేయాలి

-కురిమెళ్ళ శంకర్ బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జ్

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 18( తెలంగాణ పత్రిక)

ప్రైవేటు పాఠశాలల్లో పేదలకు 25 శాతం సీట్లు--2026--27 అడ్మిషన్లలో తప్పనిసరి అమలు: భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన విద్య హక్కు కేవలం నిబంధనలకే పరిమితం కాకుండా, భూమిపై అమలయ్యే హక్కుగా ఉండాలని దేశ అత్యున్నత న్యాయస్థానం మరోసారి స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం కింద ప్రైవేటు, ప్రభుత్వ సహాయం లేని పాఠశాలల్లో పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు 25 శాతం సీట్లు తప్పనిసరిగా కేటాయించాల్సిందేనని చారిత్రక తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ద్వారా విద్య హక్కు అనేది దయాదాక్షిణ్యం కాదని, రాజ్యాంగబద్ధమైన మౌలిక హక్కు అని దేశానికి స్పష్టమైన సందేశం ఇచ్చింది. ఈ తీర్పు దినేష్ బివాజీ అష్టికర్ వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వం తదితరులు అనే కేసులో వెలువడింది. ఈ కేసు సంఖ్య ప్రత్యేక అనుమతి పిటిషన్ (సివిల్) నంబరు 10105 / 2017. 2026 జనవరి 13న వెలువడిన ఈ తీర్పును న్యాయమూర్తులు పమిడిఘంటం శ్రీ నరసింహా, అతుల్ ఎస్. చంద్రకర్‌లతో కూడిన ధర్మాసనం ప్రకటించింది. ఒక పేద కుటుంబానికి చెందిన పిల్లలకు రైట్ టు ఎడ్యుకేషన్ కోటాలో అడ్మిషన్ నిరాకరించబడిన సందర్భం నుంచి ఈ వ్యవహారం దేశవ్యాప్త సమస్యగా మారింది. ఆన్‌లైన్ దరఖాస్తు చేయలేదనే కారణంతో హక్కును కాలరాసిన తీరు రాజ్యాంగ ఆత్మకు విరుద్ధమని న్యాయస్థానం అభిప్రాయపడింది. 2009లో అమలులోకి వచ్చిన రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21-ఏ ఆధారంగా రూపొందించబడింది. ఆరు నుంచి పద్నాలుగు సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలుడు ఉచితంగా, తప్పనిసరిగా విద్య పొందాల్సిన హక్కును ఈ చట్టం కల్పిస్తుంది. ఈ చట్టంలోని సెక్షన్ 12 ఉపసెక్షన్ (1)(సి) ప్రకారం ప్రైవేటు, ప్రభుత్వ సహాయం లేని పాఠశాలలు తమ మొదటి తరగతిలో 25 శాతం సీట్లను ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, సామాజికంగా బలహీన వర్గాల పిల్లలకు కేటాయించాలి. ఈ సీట్లకు సంబంధించిన ఫీజులను ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. సమాజంలోని వివిధ వర్గాల పిల్లలు ఒకే తరగతిలో చదువుకోవడం ద్వారా కుల, మత, ఆర్థిక గోడలు కూలిపోవాలన్నదే ఈ చట్టం యొక్క మూల ఉద్దేశం. అయితే అనేక రాష్ట్రాల్లో ఈ నిబంధన కాగితాలకే పరిమితమైంది. డిజిటల్ అజ్ఞానం, భాషా అడ్డంకులు, సమాచారం లేకపోవడం, పాఠశాలల నిర్లక్ష్యం కారణంగా పేద



పిల్లలు తమ హక్కును కోల్పోతున్నారు. ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు, రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం సామాజిక మార్పుకు కీలక సాధనమని వ్యాఖ్యానించింది. ఆన్‌లైన్ విధానాల పేరుతో పేదలను పక్కన పెట్టడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. నిరుపేద విద్యార్థులకు మరియు జర్నలిస్టుల పిల్లలకు కూడా ఇది వర్తించాలని దీనికి జిల్లా డీఈవో దృష్టి సారించాలని బహు జన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ కు రి మెల్ల శంకర్ తెలియజేశారు

# రామప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన చల్మెడ







వేములవాడ ,జనవరి,18, తెలంగాణ పత్రిక.

వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామంలో రామప్ప రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించగా ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, గ్రామ సర్పంచ్ కదిరి రాజు, ఉప సర్పంచ్ వేముల నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ రవిచంద్రరావు, గోట్ల కుమార్, నాయిని రవి, మంత్రి రాజేశం, వేముల నాగరాజు, తిరుపతి, అక్షరాములు, వెంకటసాయి, ఆదిత్య, ప్రమోద్, కార్తీక్, మల్లేశం, కనుకయ్య తదితరులు హాజరయ్యారు.

# స్వర్గీయ ఎన్టీరామారావు 30వ వర్ధంతి

- కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇవ్వాలి.
-నివాళి అర్పించిన అభిమానులు

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 18 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి పట్టణంలోని, ప్రగతి నగర్ అయ్యప్ప టెంపుల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి, పూలమాలు, వేసి అభిమానులు నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులుబొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ. స్వర్గీయ ఎన్టీఆర్, బడుగు బలహీన వర్గాల నాయకుడుగానిరుపేద గుండెల్లో దేవుడిగాఆనాడు పేద ప్రజల కోసం, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, రూపాయికి, కిలో బియ్యం, జనతా వస్త్రాలు నిరుపేదలకు ఇండ్లు, బీసీలకు, 33/- శాతం రిజర్వేషన్లుఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు సినీ





రంగంలోపౌరాణిక, జానపదసాంఘిక, రాజకీయ, చిత్రాల్లో నటించిశ్రీరాముడుగాశ్రీకృష్ణుడుగా, దుర్యోధనుడుగా, కర్ణుడుగా, నటించి ప్రజల గుండెల్లో, దేవుడిగా నిలిచినా ఘనత ఎన్టీ రామారావు దక్కింది. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ మాజీ కౌన్సిలర్, భూతగడ్డ సంపత్, కనగర్తి సర్పంచ్, ఎడవల్లి శంకర్, తూముల శ్రీనివాస్, గోపి, శ్రీపతి ప్రభాకర్, బూత్ కురి నర్సింగు, మహమ్మద్ సలీం, ఆసిఫ్, కలువల శంకర్, పాల గోపాల్, దేవరకొండ రాజు, నక్క సంతోష్, ముక్కెర రాజేశం, తదితరులు పాల్గొన్నారు..

# పోన్కల్ సదర్మా మట్ మినీ బ్యారేజ్ కు నాగదేవత బ్యారేజ్ పేరు పెట్టాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో తీర్మానం

మామడ మండల్ రిపోర్టర్ తెలంగాణ పత్రిక జనవరి 18

నిర్మల్ జిల్లా లోని ఆదివారం రోజున మామడ మండలంలోని ఇటీవల పోన్కల్ గ్రామంలో నిర్మించిన సదర్మామట్ బ్యారేజ్ ను మన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రారంభించడం జరిగింది కానీ నిర్మల్ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి గారు ఆ బ్యారేజ్ పేరు నర్సారెడ్డి పేరు పెట్టడం జరిగింది నరసారెడ్డి ఈ మండలానికి చెందిన వ్యక్తి కూడా కాదు పోన్కల్ గ్రామంలో మైమగల నాగదేవత ఆలయం ఆ ప్రాజెక్టులో మునిగిపోవడం జరిగింది అదేవిధంగా ఆ పక్కనే ఉన్న ఎన్నో ఎకరాల భూములు కూడా ప్రాజెక్టు కొరకు తీసుకోవడం జరిగింది ఎన్ని త్యాగాలు చేసిన మా గ్రామ దేవాలయం మైమ గల తల్లి నాగదేవత పేరు పెట్టకుండా ఇతర పేరు పెట్టడం వల్ల ఆ గ్రామ వీడీసీ పెద్దలు మరియు అదే విధంగా పార్టీలకు అతీతంగా నాయకులు సదర్మా మట్ మ్యారేజ్ కు నాగదేవత మ్యారేజ్ గా పేరు పెట్టాలని ఆ గ్రామంతో పాటు మండలంలో పలు గ్రామాలు కూడా కోరడం జరిగింది ఈ



కార్యక్రమంలో గ్రామ నాయకులు వి డి సి పెద్దలు పాల్గొనడం జరిగింది

# ఘనంగా దమ్మపేటలో అన్న ఎన్టీఆర్ 30వ వర్ధంతి

తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 18



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతినిలి పురస్కరించుకొని, దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఉ? 8 30 గం.లకు బాలాజీ థియేటర్ సెంటర్, అన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించి. మిఠాయిలు, పంచినారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎండి వలీపాషా, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప,మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్,నాయుడు వీరస్వామి, నాయుడు బాబురావు నాయుడు సుబ్బారావు, బంధం శ్రీవాసరావు, బోగి సత్యం, కణితి లక్ష్మణరావు, వార్డు సభ్యులు రూపా రాంబాబు, పసుమర్తి రామభద్రం, ఉయ్యాల లక్ష్మీనారాయణ, భుక్య రాజు, శోభుల వెంకటేశ్వరరావు, షేక్ మౌలాలి, దయాకర్, సజ్జా రాంబాబు, చెర్ర ధర్మారావు, పానుగంటి మణికంఠ, డొక్కా ప్రకాశ్, పొదిలి కృష్ణ, రూపా నాగరాజు నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, పాల్గొన్నారు. పట్వారి గూడెంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి పట్వారిగూడెం సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన, మాజీ సొసైటీ చైర్మన్ కట్టం ఎర్రప్ప, మాజీ వైస్ ఎంపీపీ సున్నం బుల్లయ్య, తదితరులు

# జాతీయస్థాయిలో రాయ్‌కోడ్ అదినాథ్ ఖ్యాతి

సంగారెడ్డి తెలంగాణ పత్రిక జనవరి 18రాయికోడ్



జాతీయస్థాయిలో విద్యార్థి అదినాథ్ ఖ్యాతిని చాటారు. ఢిల్లీలో గురువారం నిర్వహించిన సర్వీస్ కార్యక్రమంలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ చేతుల మీదుగా అవార్డు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. జాతీయస్థాయిలో గత ఏడాది 2024--2025 విద్యాసంవత్సరంలో నిర్వహించిన 26వ యూత్ పార్లమెంట్ రీజియన్ పోటీల్లో అదినాథ్ ప్రధానం పాత్ర పోషించి ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. ఆయన వరల్డ్ సొసైటీ ఆఫ్ ఇండిపెండెంట్ స్టూడెంట్స్ సంస్థలో చురుకుగా పనిచేస్తున్నాడు. పార్లమెంట్ పోటీలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపు, ప్రజాస్వామ్యం బలోపేతం, పార్లమెంట్ విధానం పై అవగాహన ముఖ్య ఉద్దేశం, చట్ట రూపకల్పన, భావవ్యక్తీకరణ, సమాజంలో సమన్వయంపై అవగాహన, దేశంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ పోటీల్లో విద్యార్థులు లోకసభ స్పీకర్‌గా నిలుస్తారు. సమన్వయంపై లోతైన చర్చ పరిష్కార చర్చలు, సరైన తీర్మాన ప్రణాళిక తయారుపై అవగాహన కల్పిస్తారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలు ప్రతిభను వెలికి తీస్తాయి. ప్రధానం పాత్ర పోషించిన అదినాథ్ సభలో ప్రతిభావంతుడిగా సమన్వయంతో, సమాధానాలు చెప్పడం భావవ్యక్తీకరణ ప్రజా సమన్వయంపై అవగాహన ఉండటం వల్ల ఈ స్థాయికి చేరుకున్నాడని అన్నారు. ఆయన తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులుగా విద్యను నిర్దేశిస్తున్నారు. ఆయనకు అవార్డు రావడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు వారిని అభినందనలు తెలిపారు.

# పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ విప్





వేములవాడ రూరల్, జనవరి,18, తెలంగాణ పత్రిక.

మాఘ అమావాస్య సందర్భంగా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు ఆలయాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు..వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్య పల్లి గ్రామంలోని శ్రీ దుబ్బ రాజరాజేశ్వర స్వామి,పట్టణంలోని నాంపల్లి లోని వీర బ్రహ్మేంద్ర స్వామి,అర్బన్ మండలం కొడుముంజ గ్రామంలోని రామప్ప ఆలయాల్లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు..

## భారత కేంద్ర సాయుధ పోలీస్ బలగాలకు ఎంపిక అయిన యువ ఫౌండేషన్ అభ్యర్థులు

-దేశం కోసం పని చేయటం దేశ పౌరుడి మొదటి భాధ్యత-ఫౌండేషన్ అధ్యక్షుడు గొడిశెల తిరుపతి గౌడ్

-దేశ సేవకు సైనికుల ను తయారు చేయటం సంతృప్తి ని ఇస్తుంది-కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్

వేములవాడ, జనవరి, 18, తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణంలో యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొంది కేంద్ర బలగాలు అయిన సి ఐ ఎస్ ఎఫ్ కి వేములవాడ కి చెందిన రాహుల్, బోయినపల్లి కి చెందిన నిఖిల్ ఎస్ ఎస్ బి కి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కానిస్టేబుల్ రాజశేఖర్ మాట్లాడుతూ దేశ సేవ కు ముందుకు రావటం దేశ పౌరుని ప్రథమ కర్తవ్యం అని ఉద్యోగాలు పొందిన యువకులు చాలా కష్టపడి ఉద్యోగం పొందారు అని, యువతకు నా వంతు సహకారం అందిస్తూ దేశ సేవకోసం యువకులను తీర్చి దిద్దటం నాకు ఎంతో ఆనందం కలిగిస్తుంది అని భవిష్యత్తు లో మరికొంత మంది ని దేశ సేవకు పంపించి తల్లి తండ్రుల ఋణం మరియు దేశం ఋణం తీర్చుకుంటాను అని తెలిపారు.

## ఇండియన్ ఎయిర్ ఫోర్స్ స్పెషల్ ఫోర్స్‌లో పెబ్బేరు యువకుడి అరుదైన ఘనత

-డిల్లీలో ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఆధ్వర్యంలో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి తల్లిదండ్రులకు ప్రత్యేక ఆహ్వానం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 18:



పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన యువకుడు భారతదేశ రక్షణ వ్యవస్థలో అరుదైన ఘనత సాధించి పట్టణానికి గర్వకారణంగా నిలిచాడు. త్రివిధ దళాల్లో ఒకటైన ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో సేవలందిస్తున్న కిష్టారెడ్డిపేటకు చెందిన ఆర్.సూర్య ప్రకాష్ తన ప్రతిభ, క్రమశిక్షణ, కఠిన శ్రమతో పై అధికారుల ప్రశంసలు అందుకున్నారు. తండ్రి నాగరాములు ప్రోత్సాహంతో విధులు నిర్వర్తిస్తున్న సూర్య ప్రకాష్‌ను, ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన "స్పెషల్ ఫోర్స్ గరుడ్ కమాండో ట్రైనింగుకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఏకైక అభ్యర్థిగా ఎంపిక చేయడం విశేషం. ఆగ్రా అడవుల్లో సంవత్సరం పాటు సాగిన అత్యంత కఠోరమైన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి, డిల్లీలో ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాసింగ్ అవుట్ పరేడ్‌లో సూర్య ప్రకాష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులను ప్రత్యేకంగా ఆహ్వానించడంతో, డిల్లీకి చేరుకున్న కుటుంబ సభ్యులతో తన శిక్షణ అనుభవాలను, దేశసేవ పట్ల ఉన్న నిబద్ధతను ఆనందంతో పంచుకున్నారు. దేశ భద్రతలో కీలక బాధ్యతలు నిర్వర్తించే స్థాయికి చేరుకోవడం తనకు గర్వంగా ఉందని, ఈ ఘనత పెబ్బేరు మున్సిపాలిటీకి మాత్రమే కాక నేటి తరం యువతకు, తల్లిదండ్రులకు కూడా ప్రేరణగా నిలవాలని సూర్య ప్రకాష్ ఆకాంక్షించారు. పెబ్బేరు నుంచి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ స్పెషల్ ఫోర్స్ వరకు సూర్య ప్రకాష్ చేసిన ఈ ప్రయాణం పట్టణ ప్రజల హృదయాల్లో గర్వాన్ని నింపుతూ, దేశసేవే లక్ష్యంగా యువత ముందుకు సాగాలని సూచిస్తోంది.

## "గుజరాత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ను కలిసిన ఎస్సీ సెల్ కామారెడ్డి అధ్యక్షుడు:భాగయ్య

సదాశివనగర్, జనవరి18(తెలంగాణ పత్రిక):



తెలంగాణ రాష్ట్రానికి మూడు రోజుల పర్యటనలో భాగంగా విచ్చేసిన గుజరాత్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,గుజరాత్ రాష్ట్ర వడ్గం శాసనసభ్యులు జిగ్నేశ్ మెహ్వాన్ జీ ను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం స్వగృహంలో ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఆయనను శాలలతో సన్మానించారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేయాలని కోరారు.

## శ్రీ చక్రవేశ్వర శివ మందిరంలో 67.వ. ఆవిర్భావ దినోత్సవ ఉత్సవము లు







తెలంగాణ పుత్రిక బోధన మండలం. జనవరి 18.

నిజాంబాద్ జిల్లా బోధన మండలంలోని ఏకచుక్కేశ్వర శివాలయంలో తేదీ 7.2.1959 లో వెలిసిన శ్రీ చక్రేశ్వరుని 67వ దినోత్సవము ఈరోజు చాలా ఘనంగా నిర్వహించారు గణపతి పూజ అన్నపూర్ణ అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం నవగ్రహ పూజ కార్యక్రమం నిర్వహించారు. పుష్య బహుళ అమావాస్య రోజున శివాలయములో స్వామి వారి జన్మదినం అత్యంత వైభోగంగా జరిపించారు లఘు రుద్రాభిషేకం మరియు రుద్ర సహకారం పార్వతి మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ జపించారు మరి ఇట్టి పూజా కార్యక్రమని కీ. భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు ఇంటి కార్యక్రమానికి దేవోదయ ధర్మదాయ శాఖ విజయ రామారావు గ్రామ పెద్దలు అర్చకులు మరియు స్వామివారి సేవలో ఈవో ఎన్ రాములు కార్య నిర్వహణ అధికారి అమ్ములు దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## జీవనదాన మహాకుంభ్ల భాగంగా హున్సా గ్రామంలో రక్తదాన శిబిరం





తెలంగాణ దినపత్రిక జనవరి 18. సాలూరా మండలం.

నిజామాబాద్ జిల్లా సాలూర మండలంలోని హున్సా గ్రామంలో 'జీవనదాన మహాకుంభ్ల కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. జగద్గురు శ్రీమద్ రామానందాచార్య నరేంద్ర స్వామి మహారాజ్ శిష్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో సుమారు 100 నుంచి 120 మంది వరకు యువత, స్వచ్ఛంద సేవకులు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. హున్సా గ్రామ సర్పంచ్ మర్కల్ శివకుమార్ స్వయంగా రక్తదానం చేసి ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, రామ్ గంగానగర్ సర్పంచ్ సాయినాథ్,మాజీ ఎంపీటీసీ శివకుమార్ ,మురిగె శంకర్,నాని,నిరీక్ష పాన్ కార్ రాజు, జిల్లా అధ్యక్షులు సాయినాథ్ కథలే,జిల్లా మహిళా అధ్యక్షురాలు సుస్మిత బుచ్చల్వార్, మందర్న రాజు పటేల్,మాజీ జిల్లా అధ్యక్షులు జైరామ్ పటేల్ తదితరులు పాల్గొని రక్తదాతలను అభినందించారు. రక్తదానం ద్వారా తలసేమియా, క్యాన్సర్, కిడ్నీ వ్యాధిగ్రస్తుల ప్రాణాలను కాపాడవచ్చని నిర్వాహకులు ఈ సందర్భంగా వివరించారు. "మీరు జీవించండి – – ఇతరులను జీవింపజేయండి" అనే నినాదంతో నిర్వహించిన ఈ శిబిరం గ్రామంలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించిందని వారు తెలిపారు.

## గుమ్మడం గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 18:



పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామ పంచాయతీలో సర్పంచ్ పుట్ట నాగేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. పెబ్బేరులోని జననీ హాస్పిటల్‌కు చెందిన స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ జయచంద్రరెడ్డి, డాక్టర్ ప్రియాంకరెడ్డి ఈ శిబిరంలో పాల్గొని పీడియాట్రిక్, జనరల్ మెడిసిన్, గైనకాలజీ విభాగాలకు సంబంధించిన వ్యాధులపై వంద మందికి పైగా రోగులకు పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం వైద్యులు రోగులకు తగిన వైద్య సలహాలతో పాటు ఉచిత మందులను అందజేశారు. ఈ సందర్భంగా శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు సర్పంచ్ పుట్ట నాగేష్, ఉప సర్పంచ్ బొల్లి రాజులను వైద్యులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయచంద్రరెడ్డి మాట్లాడుతూ, సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ఉమ్మడి పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి, శ్రీరంగాపూర్, గుమ్మడం తదితర గ్రామాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని, జననీ హాస్పిటల్ సిబ్బంది తమ సేవలకు సహకరించారు.

## చౌడేశ్వరి అమ్మవారి ఉత్సవాల్లో ఉత్కంఠభరితంగా ముగిసిన పెబ్బేరు ప్రీమియర్ లీగ్

-16వ పీపీఎల్ విజేతగా రిషి రైడర్స్

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 18:



పెబ్బేరు శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా ఆజాద్, హనమాన్ యూత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 16వ పెబ్బేరు ప్రీమియర్ లీగ్ (పీపీఎల్) క్రికెట్ పోటీలు ఘనంగా ముగిశాయి. ఏడు రోజులపాటు ఉత్కంఠభరితంగా సాగిన ఈ టోర్నీలో మొత్తం ఆరు జట్లు తలపడగా, చివరి వరకు పోరాడిన రిషి రైడర్స్ జట్టు విజేతగా నిలిచి రూ. 50,000 నగదు బహుమతి అందుకుంది. ఫైనల్ మ్యాచ్‌లో ప్రతిభ చూపిన ఐఎంఎస్ ఈగల్ జట్టు రన్నరప్‌గా నిలిచి రూ. 30,000 క్యాష్ ప్రైజ్ గెలుచుకోగా, ప్రణీత్ వారియర్స్ జట్టు మూడో స్థానంలో నిలిచి రూ. 20,000 నగదు బహుమతి సాధించింది. ఈ పోటీల జరుగుతున్న సమయంలో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విజేతలకు క్యాష్ ప్రైజ్‌లను ప్రకటించి క్రీడాకారులను అభినందించారు. తుది పోరునాడు గెలిచిన మూడు జట్లకు బుసి రెడ్డి శివ ప్రసాద్ రెడ్డి ప్రథమ, ద్వితీయ, తృతీయ కప్‌లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మేకల కర్రె స్వామి, చిన్న ఎల్లా రెడ్డి, సాయినాథ్, మేకల ఎల్లయ్య, వేణు యాదవ్, గోనెల సహదేవుడు, మహేందర్ గౌడ్, సంబు రాము, మన్యం, కేతన్ కుమార్, మధులు తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. అలాగే హనమాన్ యూత్ సభ్యులు ఎల్ల శ్రీను, చంద్రశేఖర్, జె.సురేష్, ఎస్.సురేష్, చిన్నా తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. పీపీఎల్ పోటీలు గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో కీలకంగా నిలిచాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## మున్సిపల్ ఎన్నికలల్లో బీసీ రిజర్వేషన్లు పై మాట మార్చిన రాష్ట్ర ప్రభుత్వం

-బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 18:(తెలంగాణ పత్రిక):-



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో ను బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా మోసం చేసిందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల తర్వాత బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకు ఇక ఎన్నికలు నిర్వహించనని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం, నేడు మాట తప్పి బీసీలను మరో మారు మోసం చేసి మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తుందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. మొత్తం 121 మున్సిపల్ చైర్మన్ స్థానాలకు గాను బీసీలకు కేవలం 38 స్థానాలే కేటాయించారనీ,42 శాతం కేటాయిస్తామని మాట ఇచ్చి తప్పిన ప్రభుత్వం ఇప్పుడు 31% కేటాయించిందన్నారు,ఒకవేళ 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉంటే బీసీలకు 52 మున్సిపల్ చైర్మన్ స్థానాలు దక్కేవని అన్నారు. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీ లలో 2704 కౌన్సిలర్లు కార్పొరేటర్ల ఎన్నికలు జరుగుతుంటే ఇందులో బీసీలకు కేవలం 763 మాత్రమే రిజర్వు చేశారని 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఉంటే 1150 మందికి అవకాశం ఉండేదన్నారు. మున్సిపల్ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు తగ్గించినందుకు ఈనెల 19న నిరసన కార్యక్రమాలు చేపట్టాలని లింగంగౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, బంటు సైదులు, దోనేటి శేఖర్, సలార్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారినట్టు వచ్చిన వార్తలు అవాస్తవం

**- తీవ్రంగా ఖండించిన మాజీ కార్పొరేటర్ సుధగోని మాధవి కృష్ణ గౌడ్**

**కరీంనగర్ టౌన్,జనవరి18(తెలంగాణ పత్రిక)**



గత రెండు రోజుల క్రితం డివిజన్ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వెలిచాల రాజేందర్ రావు తమ ఇంటికి వచ్చారని ఇంటికి వచ్చిన అతిధిని సాధారణంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించామని. అయితే వెంటనే వారు వారి దగ్గర ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన కండువాలను మాకు కప్పడం జరిగిందని.. వెంటనే ఆ కండువాలను తీసేశామని ఆ సమయంలోనే కొంతమంది గిట్టని వాళ్లు ఫోటోలు తీసి మీడియాకు అందించారని దాంతో మేము తీవ్ర మనస్తాపం చెంది ఈ ప్రకటన చేస్తున్నట్టు తెలిపారు. గతంలో రేకుర్తి డివిజన్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొంది కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ లో చేరిన విషయాన్ని గుర్తు చేశారు. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నాయకత్వంలో డివిజన్లో అనేక విధాలుగా కరీంనగర్ కు దీటుగా అభివృద్ధి చేశామని అట్లాంటిది పార్టీ విడిచిపోవడం అనేది కేవలం కొంతమంది దురుద్దేశంతో చేసిన కుట్రనే అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 19వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రజల ముందుకు వెళుతున్నానని ప్రజల మద్దతుతో భారీ మెజార్టీతో గెలవబోతున్నట్టు ధీమా వ్యక్తం చేశారు. ఎప్పటికైనా ఎమ్మెల్యే గంగుల వెంటే ఉంటామని బిఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

## ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకం, విశేష అలంకరణ భక్తులతో మార్మోగిన హనుమాన్ చాలిసా పారాయణం

**-మౌని అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ**

**వనపర్తి జిల్లా (తెలంగాణ పత్రిక) జనవరి 18 పెబ్బేరు:**



చొల్లంగి, మౌని అమావాస్యను పురస్కరించుకొని పెబ్బేరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆంజనేయ స్వామికి పంచామృతాలతో అభిషేకం, తమలపాకులువడమాలలతో విశేష అలంకరణ చేశారు. అనంతరం మహా మంగళహారతి, నీరాజన కార్యక్రమాలను ఆలయ అర్చకులు కిట్టు స్వామి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు, పురుషులు సహా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై హనుమాన్ చాలిసా పారాయణం చేశారు. మధ్యాహ్నం పట్టణానికి చెందిన భక్తులు ఆంజనేయ స్వామి సన్నిధిలో కూర్చొని హనుమాన్ చాలిసా పారాయణం నిర్వహించారు. అనంతరం దాతలైన పోల వాసురాజేశ్వరి దంపతులు, వారి కుటుంబ సభ్యుల సహకారంతో మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది. పట్టణానికి చెందిన అనేక మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవరశెట్టి మహేష్, కార్యదర్శి రాజశేఖర్, సభ్యులు సుబ్బయ్య, శ్రీధర్, రత్నయ్య, రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ఆధార్ కేంద్రం లేక ప్రజల అవస్థలు

**-మెదక్ జిల్లా కేంద్రానికి వెళ్తున్న వైనం**
**-వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు**

**నార్సింగి జనవరి 18 తెలంగాణ పత్రిక**




మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో ప్రజలు ఏళ్ల నుంచి అవస్థలు పడుతున్నారు.చిన్నారులకు కొత్తగా ఆధార్‌కార్డు దరఖాస్తు చేయాలన్నా, కొత్త పెళ్లి చేసుకుని వచ్చినవారి చిరునామా మార్పుతో పాటు,ఆధార్‌కార్డులో తప్పొప్పుల సవరణ చేసుకోవాలన్న మెదక్ జిల్లా కేంద్రానికి,ఇతర మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నది.తీరా అక్కడకి వెళ్లాక ఇంటర్నెట్,ఇతర సాంకేతిక సమస్యలతో పనులు జరగడం లేదని, అక్కడ పట్టణ ప్రజలతో పాటు,ఇతర మండలాల ప్రజలు కూడా రావడంతో రద్దీ నెలకొంటుందని ప్రజలు వాపోతున్నారు.

**ఏ పథకం అమలు చేయాలన్నా..**

ప్రభుత్వం ప్రవేశపెట్టే ఏ పథకం అమలు చేయాలన్నా లబ్ధిదా రుడికి ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. ఎప్పుడో పదేళ్ల కిందట తీయించుకొన్న ఆధార్ కార్డును ప్రభుత్వ అధికారులకు సమర్పిస్తుంటే ఆన్‌లైన్‌లో చూసి ఆధార్ అప్‌డేట్ కాలేదంటూ పంపించివేస్తున్నారు. దీంతో లబ్ధిదారులు ఏమి చేయాలో తోచక అసహనం వ్యక్తం చేస్తు న్నారు.

**ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి**

నార్సింగి మండలం తొమ్మిది గ్రామపంచాయతీలతో నూతనంగా మండలాన్ని ఏర్పాటు చేశారు. మండలం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ మండల కేంద్రానికి ఆధార్ సెంటర్ను ఏర్పాటు చేయనేలేదు.దీంతో మండలంలోని ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.ఆధార్ సెంటర్ లేకపోవడంతో మెదక్ వెళ్లాల్సిన పరిస్థితి.అక్కడికి వెళ్లాక సర్వర్ రాకపోవడంతో సమయం,డబ్బు వృధా అవుతుంది.ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మండల కేంద్రంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఆదరించండి

**- కరీంనగర్ ను అత్యున్నత స్థాయికి తీసుకెళ్తాం**
**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**కరీంనగర్ టౌన్,జనవరి18(తెలంగాణ పత్రిక)**



కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని తద్వారా కరీంనగర్ నగరాన్ని 48వ డివిజన్ ను అభివృద్ధిలో అత్యున్నత స్థాయికి తీసుకెళ్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యం అని తన తండ్రి జగపతిరావు బాటలో నడుస్తున్నానని తెలిపారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తానని నయా పైసా ఆశించనని స్పష్టం చేశారు. ఆదివారం మాజీ కార్పొరేటర్ మీస రమాదేవి ఆధ్వర్యంలో 48 డివిజన్ లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని వెలిచాల రాజేందర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి బస్తి బాట నిర్వహించారు. ఇంటింటా ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు రాజేందర్రావుకు అపూర్వ స్వాగతం పలికారు. మహిళల మంగళాహారతులు ఒగ్గుడోలు కళాకారుల డప్పు చప్పుళ్ల మధ్య అడుగడుగున ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేందర్ రావు మాట్లాడుతూ ఈ డివిజన్ అభివృద్ధిలో మా తండ్రి మాజీ ఎమ్మెల్యే జగపతిరావు మీసా బీరయ్య కృషి ఎంతో ఉందని గుర్తు చేశారు. డివిజన్ ఏర్పాటులో ప్రత్యేక కృషి చేశారని ప్రజలకు నిరంతరం అండగా ఉండి సమస్యలను పరిష్కరించారని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలంతా ఆదరించాలని తద్వారా కరీంనగర్ పట్టణము డివిజన్ ను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేయడం వృధానేనని అధికారంలో ఉండగా బీఆర్ఎస్ నేతలు ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. కరీంనగర్లో భూకబ్జాలు అవినీతి అక్రమాలు దౌర్జన్యం వల్ల 20 మంది బీఆర్ఎస్ నేతలను అప్పటి సీపీ అభిషేక్ మహంతి అరెస్టు చేశారని ఆరోపించారు. మంచి పోలీస్ ఆఫీసర్ గా పేరు తెచ్చుకున్న అభిషేక్ మహంతి ఆగడాలపై ఉక్కు పాదం మోపారని గుర్తు చేశారు. మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేయొద్దని కోరారు. అదేవిధంగా బిజెపి పార్టీ కి గట్టి బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించి అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. పారిశుద్ధము తాగునీరు ఇండ్ల పట్టాలు పోలీసు రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉంది గనుక కరీంనగర్ లో ఈజీగా సమస్యలు పరిష్కరించుకుంటూ నగరాన్ని అత్యుత్తమంగా తయారు చేసుకోవచ్చని సూచించారు. కరీంనగర్ సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ప్రజలంతా ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ బిజెపి పార్టీలను బొంద పెట్టాలని వారికి ఓటు వేసిన వృధానేనని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ పాలకులు పదేళ్ల కాలంలో కరీంనగర్లో చేసిన ఆగడాలు ప్రజలు ఇంకా మర్చిపోలేదని అవినీతి అక్రమాలు భూకబ్జాల్లో వారు రికార్డు సృష్టించారని ఆరోపించారు. బీఆర్ఎస్ కు అధికారం అప్పగిస్తే ప్రజలను జలగల్లాగా పీక్కుతిని కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు. తాను తన తండ్రి మాజీ ఎమ్మెల్యే జగపతిరావు బాటలో పయనిస్తూ ప్రజాసేవ లక్ష్యంగా నిస్వార్థంగా సేవలు అందిస్తున్నానని స్పష్టం చేశారు. నయా పైసా ఆశించానని ఇతరులకు సహాయం చేయడమే తన తండ్రి నేర్పిన విద్య అని పేర్కొన్నారు. ప్రజలు ఆపదలో ఉంటే ఆదుకునే మనస్తత్వం నాది అని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వెలిచాల రాజేందర్రావు సారథ్యంలో కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతున్నది. ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తున్నది. రాజేందర్ రావ్ ఏ వాడకు వెళ్లినా జనం నీరాజనం పడుతున్నారు. తండోపతండాలుగా తరలివస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని తప్పకుండా గెలిపిస్తామని ప్రజలంతా ముక్తకంఠంతో పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మీసా రమాదేవి కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'ఎమ్మెల్యేను కలిసిన పాలకవర్గ సభ్యులు'

**సదాశివనగర్, జనవరి18(తెలంగాణ పత్రిక):**



గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని తన పూర్తి మద్దతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పేర్కొన్నారు.సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన గ్రామ సర్పంచ్ నర్సింలు,ఉప సర్పంచ్ గంగాధర్,పాలకవర్గ సభ్యులు,గ్రామస్తులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు.ఎమ్మెల్యే వారికి శాలువాతో సన్మానించి,పుష్ప గుచ్ఛంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.తమ గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామస్తులు వివరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఉన్నారు.

## దర్గాలో వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేక ప్రార్థనలు

**కరీంనగర్ టౌన్,జనవరి18(తెలంగాణ పత్రిక)**



కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ తీగల వంతెన సమీపంలో ఉన్న దర్గాలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అర్బన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ వజీర్ ఆధ్వర్యంలో ఈ ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు వెలిచాల రాజేందర్రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల ఉదయ్ గండి రాజేశ్వర్ చిందం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## "ఉత్సాహంగా ప్రభుస్వామి జాతర"

**-భారీగా దర్శించుకున్న భక్తులు**

**సదాశివనగర్, జనవరి18(తెలంగాణ పత్రిక):**



సదాశివనగర్ మండలంలో దగ్గి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రభుస్వామి ఆదివారం జాతరకు భక్తులు భారీగా తరలివచ్చారు.ప్రతి సంవత్సరం మౌని అమావాస్య సందర్భంగా గ్రామస్తులు ప్రభుస్వామి జాతరను ఉత్సాహంగా నిర్వహిస్తారు.గుట్టపై వెలసిన ఈ ఆలయం భక్తులకు ఒక ఆధ్యాత్మిక ప్రయాణం మాత్రమే కాక,సాహస ప్రయాణం కూడా.ఈ ఆలయ ప్రాంతం చుట్టూ ఉన్న దట్టమైన అడవి కొండలు,కోనలు,జలపాతాలు భక్తులకు ఒక రమణీయ దృశ్యంను అందిస్తుంది.. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివెళ్తున్నారు.చుట్టూ అడవి.. కొండలు,కోనలు,జలపాతాలు ప్రకృతి రమణీయతకు అద్దంపట్టే ప్రాంతంలో దట్టమైన గుట్టపై వెలసిన లింగమయ్యను భక్తులు దర్శనం చేస్తే పూర్వజన్మసుకృతంగా భావిస్తారు.

## దోమకొండ కవి కి సన్మానం

**కామారెడ్డి, జనవరి18,(తెలంగా ణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం లోని ప్రభుత్వ జూ నియర్ కళాశాల లో పనిచే స్తు న్న లెక్చరర్ ఉమాశేషారావు కు ఉస్మానియా తెలుగు రచయిత ల సంఘం ఆధ్వర్యంలోసంక్రాం తి పండుగ పురస్కరించుకుని జాతీయ స్థాయిలో నిర్వహిం చిన కవితా పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినందు లకు ఆ సంస్థ కార్యదర్శి వలిపే సత్యనీలిమా,వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ ఎల్మల కవిని అభినందిస్తూ ప్రశంశ పత్రం బహుకరించారు.

## రాష్ట్రస్థాయిలో ఇద్దరు విద్యార్థులకు బంగారు పతకాలు

**– జనగామ గ్రామానికితీ గర్వకారణం**

**కామారెడ్డి, జనవరి 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**





కామారెడ్డి జిల్లా, బీబీపేట మండలంలోని జనగామ గ్రామానికి చెందిన విద్యార్థులు డాకురు నిక్షిత, కుమ్మరి ధనుష్ కుమార్ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ కరాటే సెలక్షన్స్‌లో ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించారు. ఈ విజయంతో వారు వచ్చే ఏప్రిల్ నెలలో ముంబైలో జరగనున్న నేషనల్ లెవెల్ పోటీలకు ఎంపికయ్యారని గ్రాండ్ మాస్టర్ కామిండ్ల రాజయ్య తెలిపారు. విద్యార్థుల ఈ ఘన విజయంలో కోచ్‌లు కేకే స్వామి, కోచ్ చింటూ వారి శిక్షణ కీలకంగా నిలిచిందని పేర్కొన్నారు. జనగామ గ్రామం పేరు రాష్ట్రస్థాయిలో వెలుగొందేలా చేసిన విద్యార్థులను గ్రామస్తులు, క్రీడాభిమానులు అభినందించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్

## సర్పంచ్ దంపతులను సన్మానించిన క్లాస్మేట్స్.



నడిగూడెం జనవరి 17 (తెలంగాణ పత్రిక)

గ్రామ అభివృద్ధిలో క్లాస్మేట్స్ భాగస్వాములు కావాలి : సర్పంచ్ దున్న శ్రీనివాస్. నడిగూడెం గ్రామాభివృద్ధికి క్లాస్మేట్స్ సహకరించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు.శ్రీ కొల్లు పాపాయి చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడిగూడెం నందు 1988 -89 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వా విద్యార్థులు ఆదివారం తాము చదువుకున్న పాఠశాలలో గుండు విజయరామరాజు అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో నడిగూడెం గ్రామ సర్పంచ్ ఎన్నికైన దున్నా శ్రీనివాస్ స్వర్ణ దంపతులను పూలమాలలు, శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలలో క్లాస్మేట్స్ నన్ను సన్మానించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది, సన్మానించిన క్లాస్మేట్స్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు.క్లాస్మేట్స్ అందరూ సహాయ, సహకారాలు అందిస్తూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో శకుంతల,కొండలమ్మ, సైదావతి,రజియా గురువారెడ్డి,ఉపేందర్, ఆనంద భాస్కర్, రియాజ్,వెంకటరమణ,రమేష్,సురేందర్ రెడ్డి, లోకోష్,బాలాజీ,మహమ్మద్ ముజీబ్, నరసింహారావు, గురుస్వామి, ఇస్మాయిల్,లింగయ్య, సత్యనారాయణ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 30 వర్ధంతి

నడిగూడెం జనవరి 17 (తెలంగాణ పత్రిక)



నడిగూడెం మండల కేంద్రంలో మాజీ సీఎం. విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా నాయకులు అన్న గారిని ఉద్దేశించి నడిగూడెం మండల అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అనాడు పార్టీ పెట్టీ బడుగు బలహీ వర్గాల వారికి అన్నగారు పెట్టిన రెండు రూపాయల బియ్యం పంపిణీ ఆనాడు అధ్రప్రదేశ్ మొత్తం అచ్చేర్యానికి గురిచేసిందన్నారు. పటేల్ పట్వారీ యావస్తాను నిర్మూలన చేసి అట్టడుగున వున్న ప్రతి వ్యక్తికి రాజకీయాన్ని నేర్పిన పార్టీ మన తెలుగుదేశం పార్టీ మహిళలకు సమాన హక్కులను ఇచ్చిన పార్టీ మన తెలుగుదేశం పార్టీ కొన్ని పార్టీలచేతులలో నలిగి పోతున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర ప్రదేశగా చేసిన ఘనత మన అన్న నందమురి తారక రామారావు గారికి కే దక్కింది ఇంకా చెప్పుకుంటూ పోతే కొక్కొల్లాలు అలాంటి మహనీయుడి 30వ వర్ధంతి నీ నడిగూడెం మండల తెలుగు తమ్ముళ్ళు నిర్వహించిన తీరు వర్ణనాతీతం ఇట్టి కార్యక్రమములో నాయకులు గుండు నాగేశ్వరావు పల్లపు నాగేశ్వరావు (పెద్ద) థామస్, నరసయ్య గారు, గోవిందు, తిరుమలు, వీరన్న, సాంబశివ రావు, మరియు పార్టీ కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు జై తెలుగుదేశం జైజై తెలుగుదేశం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం వర్ధిల్లాలి

## సంగారెడ్డి ఆలయ బ్రహ్మోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

సంగారెడ్డి జనవరి 18 తెలంగాణ పత్రిక....



సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వైకుంటపురం దేవాలయంలో ఆదివారం 13వ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. దేవాలయ ప్రధాన అర్చకులు వరదాచార్యులు తెలిపారు. వివరాల ప్రకారం ఈనెల 20 నుంచి 23వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించబడతాయి ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

-హరిచంద్రు తండా సర్పంచ్ సుమిత్ర వీరన్న నాయక్ ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 18. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, హరిచంద్రు తండా గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త తండాకు చెందిన, బోడ తారు మాతృమూర్తి బోడ బన్నీ ఇటీవల మృతిచెందగా, భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున, వారి స్వగృహానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తదానంతరం ఆ గ్రామ సర్పంచ్ బోడ సుమిత్ర వీరన్న నాయక్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆ గ్రామ సర్పంచ్ గూడ సుమిత్ర వీరన్న నాయక్ మాట్లాడుతూ... బోడ బన్నీ మృతి చెందడం బాధాకరమని, వారు లేకపోవడం కుటుంబ సభ్యులకు తీరనిలోటని, వారి పవిత్ర ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని, తమవంతుగా వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోడ రాజు, ధర్మసోత్ శిరీష, కొర్ర బాలు, ధర్మసోత్ రమేష్, ధర్మసోత్ సుమన్, ధర్మసోత్ రవి, ధర్మసోత్ కృష్ణ, ధర్మసోత్ రాజు, ధర్మసోత్ స్వామి, ధరావత్ సుక్కో, ధర్మసోత్ గణేష్, ధర్మసోత్ రమేష్ (శీన), కొర్ర లాలు, భూక్య రవి , మూడ్ నరేష్, గూగులోత్ బాబు, పెద్ద ఈర్య , తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిఅభివృద్ధిని విస్మరించి ప్రోటోకాల్ అంశంపై అసెంబ్లీలో ఎమ్మెల్యే ఫిర్యాదు ఎంతవరకు సబబు

-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి, జనవరి 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి అభివృద్ధిని మరిచి ప్రొటోకాల్ అంశంపై అసెంబ్లీలో ఎమ్మెల్యే ఫిర్యాదులు చేస్తున్నారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూకామారెడ్డి అభివృద్ధిపై తాను ముందుకు వెళ్తుంటే ఎమ్మెల్యేకు పట్టింపు లేదన్నారు. అభివృద్ధి జరుగుతున్న చోట 14 గ్రామాలపై విజిలెన్స్కు ఫిర్యాదు చేశారన్నారు. ఇక్కడ ప్రజలు మాజీ సీఎం కేసీఆర్ను (KCR) ఓడించారని, ప్రస్తుత సీఎంను మూడోస్థానంలో ఉంచి అధికారంలో లేని వ్యక్తిని గెలిపించారన్నారు. ఇక్కడ తాము గెలవకున్నా అభివృద్ధి ఆగుతుందా అని ప్రశ్నించారు. కామారెడ్డిలో పలు అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నప్పటికీ శిలాఫలకం వేయలేని పరిస్థితి నెలకొందన్నారు. అధికారులకు సమయం ఇవ్వని ఎమ్మెల్యే తాను సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వర్గం మాదిగ కామారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చేయాలని తాను కోరినట్లు వివరించారు. తనకు నిజామాబాద్ ఇంచార్జ్ బాధ్యతలు ఉన్న కామారెడ్డి అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. కాబోయే మున్సిపల్ ఎన్నికలలో ఓటు వేయాలని ఆయన కోరారు.

## విద్యా వ్యవస్థ బలోపేతమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి , జనవరి 18,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)



ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలోనే విద్యా రంగానికి పునాదులు పడ్డాయని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో విద్యా వ్యవస్థను పటిష్ట పరుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని డైరీ టెక్నాలజీ కాలేజీలో రూ. 35 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీమాట్లాడుతూ. గత పదేళ్ల పాలనపై విమర్శలు గుప్పించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఉమ్మడి రాష్ట్రంలో రెండే రెండు డైరీ కాలేజీలు మంజూరయ్యాయని ఆయన గుర్తు చేశారు. అందులో ఒకటి కామారెడ్డిలో కాగా, రెండోది తిరుపతిలో ఏర్పాటైందని తెలిపారు. పశుసంవర్ధక శాఖ మరియు పాల ఉత్పత్తి రంగంలో నిపుణులను తయారు చేయడంలో ఈ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. గత పదేళ్లలో అభివృద్ధి శూన్యం గత పదేళ్ల ప్రభుత్వ పాలనలో విద్యా రంగాన్ని మరియు ఉన్నత విద్యా సంస్థలను పూర్తిగా విస్మరించారని షబ్బీర్ అలీ విమర్శించారు. కామారెడ్డి డైరీ కాలేజీ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది నుంచే పీజీ కోర్సు ప్రారంభం డైరీ టెక్నాలజీ కాలేజీలో పీజీకోర్సును తీసుకురావడానికి ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతామని హామీ ఇచ్చారు. రాబోయే విద్యా సంవత్సరం నుండే తరగతులు ప్రారంభమయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటామని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల కల్పన కళాశాల ఆవరణలో విద్యార్థులకు, సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా రూ. 35 లక్షలతో సిసి రోడ్ల పనులకు శ్రీకారం చుట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో కళాశాలను అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకే కృషి చేస్తుంది. కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాలను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన విద్యా సంస్థగా తీర్చిదిద్దుతాం అని మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.

## పెబ్బేరులో సిపిఎం మండల సమావేశం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

-పేదలు, కార్మికులు, హమాలీల హక్కుల రక్షణకై సిపిఎం నిరంతర పోరాటం చేస్తుంది

వనపర్తి జిల్లా జనవరి 18 (తెలంగాణ పత్రిక):



పెబ్బేరు మండల కేంద్రంలోని హమాలి ఆఫీసులో జనవరి 18 ఆదివారం సిపిఎం మండల సమావేశం సిపిఎం సీనియర్ నాయకులు ఎం.వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ, పెబ్బేరు పట్టణంలో సిపిఎం పార్టీ ఎర్రజెండా ఆధ్వర్యంలో పేద ప్రజల హక్కుల కోసం, హమాలీల హక్కుల రక్షణ కోసం ఘనమైన పోరాటాలు నిర్వహించామని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరలు, గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల హక్కుల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పోరాటం చేస్తోందన్నారు. కార్మికుల హక్కులకు భంగం కలిగించే లేబర్ కోడ్ బిల్లును రద్దు చేయాలని ధర్నాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే పెబ్బేరులో పేరుకుపోయిన స్థానిక సమస్యలను ప్రజల ముందుకు తీసుకువచ్చి పరిష్కారం కోసం పోరాడుతున్నామని తెలిపారు. గెలిచిన తరువాత పార్టీ ఫిరాయింపులు చేయకుండా ప్రజల పక్షాన నిలబడి సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తున్న ఏకైక పార్టీ సిపిఎం అని పేర్కొన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో పెబ్బేరు మున్సిపాలిటీలో రెండు వార్డుల్లో సిపిఎం అభ్యర్థులను నిలబెడుతున్నామని, వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టణ ప్రజలు, మేధావులు, యువత, ఓటర్లను ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, బజారు హమాలీలు, లోడింగ్అన్‌లోడింగ్ కార్మికుల సమస్యలపై సిపిఎం చేపట్టిన పోరాటాలను గుర్తు చేశారు. పెబ్బేరు మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను ఆశీర్వదించి ఓటు వేయాలని పుట్ట ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండ్ల రాజు, పెబ్బేరు మాజీ ఎంపీటీసీ జి.బాలయ్య, సిపిఎం పెబ్బేరు పట్టణ కార్యదర్శి ఎండి. పెద్ద ఖజా, మండల నాయకులు జయరాం, దేవన్న, లక్ష్మన్న, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యాభివృద్ధికి సంస్థాగత సహకారం అందించాలి

-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 18 ( తెలంగాణ పత్రిక)



గ్రామీణ ప్రాంతాల్లో విద్యా మౌలిక వసతుల బలోపేతానికి సంస్థాగత సహకారం కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సంస్థాగత సహకార బృంద సభ్యులు జిల్లాలోని పలు పాఠశాలలు, భవిత కేంద్రాలను సందర్శించారు. పాల్వంచ మండలంలోని భవిత కేంద్రం, కోయగట్టు పాఠశాలలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, అక్కడ అమలవుతున్న కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు. కోయగట్టు పాఠశాల ప్రాంగణంలో పిట్టల పెంపకం ద్వారా సాధారణ వ్యక్తికి లభించే ఆదాయం, ఉపాధి అవకాశాలను బృంద సభ్యులకు వివరించారు. ఇలాంటి స్వయం ఉపాధి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక స్థిరత్వానికి దోహదపడతాయని తెలిపారు. అనంతరం బూర్గంపాడు మండలంలోని చెరువు సింగారం ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి సంస్థాగత నిధుల ద్వారా సహకారం అందించాలని బృంద సభ్యులను జిల్లా కలెక్టర్ కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సంస్థలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో సంస్థాగత భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో సంస్థాగత సహకార బృంద సభ్యులు కోటా లక్ష్మీనరసింహ, రఘు, సుమంత్, జిల్లా విద్యాశాఖ సమన్వయకర్తలు సయ్యద్ సైదులు, సతీష్ కుమార్, పాల్వంచ మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను ఆహ్వానించిన మున్నూరుకాపు సంఘం బాధ్యులు

కరీంనగర్ టౌన్,జనవరి18(తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమ మహోత్సవానికి రావాల్సిందిగా మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను ఆహ్వానించిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుట్ట పురుషోత్తం రావు ఈ సందర్భంగా మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల నివాసంలో మున్నూరు కాపు సంఘం బాధ్యులు ఎమ్మెల్యే ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈనెల 25వ తేదీన సికింద్రాబాద్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి రావాల్సిందిగా వారికి ఆహ్వాన పత్రాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుట్ట పురుషోత్తం రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపు సంఘం డైరీ ఆవిష్కరణ కార్యక్రమం కోసం మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను ఆహ్వానించామన్నారు. ఈనెల 25వ తేదీన సికింద్రాబాద్లో డైరీ ఆవిష్కరణ కార్యక్రమం తోపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపు సర్పంచ్ లను,సన్మానించనున్నట్టు తెలిపారు. బహుజనుల రాజ్యాధికారం కోసం కాపులందరూ కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో పాటు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుట్ట పురుషోత్తం రావు,మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్, రాష్ట్ర కార్యదర్శి ఈసంపల్లి వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు మంగళారపు లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాధాకృష్ణ, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, నాయకులు కూరగాయల తిరుపతి, కర్ర సూర్య శేఖర్ , మిడిదొడ్డి నవీన్ నాయకురాలు కన్నర్ల రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టీఆర్ తెలుగు జాతికి మరువలేని చిరస్థాయి స్వరం

-టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్

వనపర్తి జిల్లా జనవరి 18 (తెలంగాణ పత్రిక)

పెబ్బేరు పట్టణ కేంద్రంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా పెబ్బేరు చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రామన్ గౌడ్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగు జాతికి ఒక మరువలేని చిరస్థాయి స్వరమని కొనియాడారు. నందమూరి తారక రామారావు జనవరి 18, 1996లో కన్నుమూసి మూడు దశాబ్దాలు గడిచినా, ఆయన పేరు ఇప్పటికీ తెలుగు ప్రజల హృదయాల్లో మారుమోగుతూనే ఉందని రామన్ గౌడ్ తెలిపారు. మరణించిన ముప్పై ఏళ్ల తర్వాత కూడా ఆయన చేపట్టిన అనేక చిరస్థాయి సంస్కరణలు సమాజంపై శాశ్వత ముద్ర వేసి, ఆయన వారసత్వాన్ని



అజరామరం చేశాయని అన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, మహిళలకు ఆస్తి హక్కులు కల్పించడం, పటేల్‌పట్వారి, సామంత గ్రామాధికార వ్యవస్థల రద్దు, ఇంజినీరింగ్, మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి సామాన్య ప్రవేశ పరీక్షల ప్రవేశపెట్టడం, మండల జిల్లా పరిషత్ వ్యవస్థల ద్వారా అధికార వికేంద్రీకరణ, దూరప్రాంతాలకు దూరదర్శన్ ప్రసారాల ద్వారా విద్యను చేరువ చేయడం వంటి నిర్ణయాలు కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే కాకుండా సమాజాన్ని మౌలికంగా మార్చిన విప్లవాత్మక సాధనాలుగా నిలిచాయని వివరించారు. ఎన్‌టీఆర్ కేవలం ఒక నటుడు గానీ, ఒక రాజకీయ ధురంధరుడు గానీ మాత్రమే కాదని, ఆయన ఒక ఉద్యమం, ఒక సాంస్కృతిక పునర్జన్మ, ఒక రాజకీయ మేల్కొలుపుగా నిలిచారని రామన్ గౌడ్ అన్నారు. ఈ రోజుకు సరిగ్గా ముప్పై ఏళ్ల క్రితం ఆయన మరణించినప్పటికీ, ఇప్పటికీ "తెలుగు" గుర్తింపును నిర్వచిస్తున్న మహాశక్తిగా ఎన్టీఆర్ కొనసాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వాకిటి బాలరాజు, తిరుమలేష్ (శ్రీహరి టైలర్), సుబ్బయ్య శెట్టి, మురళీ గౌడ్, గోల్డ్ బాలస్వామి, డాక్టర్ బాషా, తదితరులు పాల్గొని ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన సుభాష్ రెడ్డి

కామారెడ్డి, జనవరి 18,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబీబీపేట్ మండలం తుజాల్పూర్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు పరికి సూర్య తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సుభాష్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. అలాగే ఇటీవల కన్ను ఆపరేషన్ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న బీబీపేట్ గ్రామానికి చెందిన ఎంబరి గంగాధర్ ను సుభాష్ రెడ్డి కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం దేవునిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనారోగ్యంతో ఉన్నారని తెలిసి వారి నివాసానికి



వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. లింగుపల్లి గ్రామానికి చెందిన బికనూరు తిరుపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను సుభాష్ రెడ్డి ఓదార్చి సానుభూతి తెలిపారు. ఫరిద్‌పేట గ్రామానికి చెందిన వెంకట్రాజు గౌడ్ (ప్రస్తుత రామాయంపేట సీఐ) తండ్రి ఇటీవల స్వర్గస్తులైన నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సుభాష్ రెడ్డి తో పాటు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి , జనగామ గ్రామ సర్పంచ్, బిబిపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మట్ట శ్రీనివాస్, బిబిపేట మండలం మాజీ వైస్ ఎంపీపీ కప్పెర రవీందర్ రెడ్డి, తుజాల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్, బిబీపెట్ గ్రామానికి చెందిన సాయి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వనమంతా జనం.. వన దుర్గమ్మకు నీరాజనం

-ఏడుపాయల్లో మాఘ స్నానమాచరించిన వేలాదిమంది భక్త జనం
-జనారణ్యంగా మారిన మంజీరా తీరం
-మార్మోగిన వన దుర్గమ్మ నామస్మరణ
-మాఘ స్నానమాచరించి మొక్కులు చెల్లించుకున్న భక్తజనం

పాపన్నపేట, ప్రతినిధి జనవరి 18:(తెలంగాణ పత్రిక)

ఏడుపాయలకు జన గంగా పోటెత్తింది. ఎల్లలు దాటి వచ్చిన వేలాదిమంది భక్తజనంతో ఏడుపాయల వన దుర్గా భవాని క్షేత్రం జనారణ్యమైంది. ఆదివారం మాఘ అమావాస్య సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చిన భక్తులతో వనమంతా కిక్కిరిసిపోయింది. పవిత్రమైన మంజీరాలో మాఘ స్నానం ఆచరించి భక్తి పరవశులయ్యారు. అనంతరం వన దుర్గమ్మను దర్శించి నీరాజనం పలికారు. ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు, సారే, కిరీటంతో అందంగా తీర్చిదిద్దారు.



సారే, కిరీటం, ముక్కుపుడక, పుష్పాల అలంకరణలో వనదుర్గమ్మ శోభాయామానంగా భక్తులకు దర్శనమిచ్చారు. చల్లంగా చూడమ్మా.. వన దుర్గమ్మ తల్లి.. అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. చెక్ డ్యామ్, వనదుర్గా ప్రాజెక్ట్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయల వద్ద జల్లు స్నానాలకు ఏర్పాటు చేయడంతో భక్తులకు ఎంతో సౌకర్యంగా మారింది. చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ కలిసి జల్లుల కింద ఉత్సాహంగా



పుణ్యస్నానాలు ఆచరించి తల్లికి నీరాజనం పలికారు. పలువురు భక్తులు సాంప్రదాయ బద్ధంగా అందంగా తీర్చిదిద్దిన గండ దీపాలు, బోనాలను డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మకు సమర్పించారు. అనంతరం ఆలయ పరిసరాల్లోని షెడ్లు, పచ్చని చెట్ల కింద భోజనాలు చేసి సాయంత్రం ఇళ్లకు తిరుగు పయనమయ్యారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్రశేఖర్, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు. పలువురు భక్తులు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. సుమారు 250 మంది పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# చిట్కుల్‌లో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలపై బాకీ కార్డ్ విడుదల

-బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం

పటాన్‌చేరు నియోజకవర్గం జనవరి 18 తెలంగాణ పత్రిక

పటాన్‌చేరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు తెలియజేసేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో "బాకీ కార్డ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చేరు మండల ఇంచార్జ్, మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ బాకీ కార్డులను అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులతో కలిసి డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రశ్నించేందుకు బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన గొప్ప కార్యక్రమమే బాకీ కార్డ్ అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి,



ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని విమర్శించారు. మహిళలు, వృద్ధులు, యువత, రైతులు, సోదరీమణులకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఈ నిజాలను బాకీ కార్డ్ ద్వారా ప్రతి ఇంటికీ చేరవేయాల్సిన బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలపై ఉందని గుర్తు చేశారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ నాయకులు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మళ్లీ అదే తరహా మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఓటు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీసి ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మరొక్కసారి కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలకు మన భవిష్యత్తును, మన పిల్లల భవిష్యత్తును బలిచేయవద్దని హితవు పలికారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలిచి కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు తలారి ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు గుండారపు సంపత్, సర్వోత్తం రెడ్డి, డప్పు ప్రశాంత్, దేగల నరేష్, బ్యాగరి వెంకటేష్, భుజంగం, మాణిక్ రెడ్డి, సురేష్, రాజు, శ్రీధర్, దుర్గయ్య, దేగల కృష్ణ, సాయినాథ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, కలప్ సాయికిరణ్, నవీన్ చారి, రాములు యాదవ్ మరియు ఎస్ఆర్‌కే యువసేన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్పొరేటర్ అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

కరీంనగర్ టౌన్,జనవరి18(తెలంగాణ పత్రిక)

టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జనవరి 20 మంగళవారం ఉదయం 10:30 నుండి కరీంనగర్ డిసిసి కార్యాలయంలో కార్పొరేషన్ పరిధిలో కార్పొరేటర్ అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడతాయి.కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఇట్టి కార్యక్రమాన్ని వైద్యుల అంజన్ కుమార్ ప్రారంభిస్తారు, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా చైర్మన్, మడుపు మోహన్ నగరంలోని 66 డివిజన్లకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆశావహుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారు. కావున కాంగ్రెస్ పార్టీలోని అర్హత గల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తాము పోటీ చేయగల డివిజన్ నుండి దరఖాస్తులను సమర్పించుటకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని పత్రిక ప్రకటన లో తెలిపారు.

## విజయవంతంగా ఏపీఎల్ క్రికెట్ టోర్నమెంట్

– విజేతగా 'ఫ్రెండ్స్ ఫరెవర్', రన్నరప్‌గా 'శివసేన'




ఆత్మకూర్, (తెలంగాణ పత్రిక):

శ్రీ మేధ వి జూనియర్ కాలేజీలు, లిటిల్ మేధ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆత్మకూర్ ప్రీమియర్ లీగ్' (ఏపీఎల్) సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో 'ఫ్రెండ్స్ ఫరెవర్' జట్టు విజేతగా నిలవగా, 'శివసేన' జట్టు రన్నరప్‌గా నిలిచింది. మొదటి బహుమతికి రూ.8 వేలు ద్వితీయ బహుమతికి రూ.4 వేలు నగదు రూపేనా ప్రదానం చేసినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. బహుమతి ప్రదాన కార్యక్రమంలో పర్వతగిరి సర్పంచ్ మహేశ్వరి రాజు, పాపని రవి, కొంపెల్లి రవి, జయపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలను అభినందించారు. క్రీడలు యువతలో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని వారు అన్నారు. శ్రీ మేధ విద్యాసంస్థల డైరెక్టర్ కందగట్ల నరేంద్ర మణికుమార్ మాట్లాడుతూ యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా టోర్నమెంట్ నిర్వహించామని తెలిపారు. క్రీడాకారులు, స్థానికులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ నివాళులు



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 18 తెలంగాణ పత్రిక

తెలుగుజాతి గర్వకారణం, మహానాయకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతి సందర్భంగా పటాన్చెరు పట్టణంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని గౌతమ్ నగర్ కాలనీ, సీతారామయ్య కాలనీలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానాయకుడని అన్నారు. సినీ రంగంలో తన నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించడమే కాకుండా, రాజకీయాల్లోకి వచ్చి తెలుగుజాతికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిన నాయకుడిగా ఎన్టీఆర్ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలకు ఆయన చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ఎన్టీఆర్ ఎన్నో సంస్కరణాత్మక కార్యక్రమాలను ప్రవేశపెట్టారని, రెండు రూపాయలకే బియ్యం పథకం ద్వారా పేదల ఆకలిని తీర్చిన గొప్ప నాయకుడిగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిందని గుర్తుచేశారు. మహిళలకు ఆస్తి హక్కులు, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేయడం వంటి నిర్ణయాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## మార్చాలలో ఎమ్మెల్యే కసిరెడ్డి జన్మదిన వేడుకలు

-పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) జనవరి 18

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మార్చాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి,వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డి మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ గారి వర్ధంతి



**జహీరాబాద్ ప్రతినిధి జనవరి 18(తెలంగాణ పత్రిక)**

తెలుగు ప్రజల ఆరాధ్యదైవం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారి 30 వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు జహీరాబాద్ పట్టణం రాంనగర్ చౌరస్తా వద్ద గల ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది,ఈ సందర్భంగా ఎన్టీఆర్ గారు తెలుగు ప్రజలకు చేసిన సేవలను వారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలుగు జ్యాతి ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప నాయకుడని కొనియాడారు వారి అడుగుజాడలో నడుస్తూ వారి ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు వారికి కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇచ్చి గౌరవించాలని డిమాండ్,ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బండమీది శ్రీనివాస్,సురేష్,కె.రాంచందర్రెడ్డిశివన్న,డి.మాణిక్ ప్రభు గౌడ్ చెంగల్ జైపాల్ నాగరాజ్ లక్ష్మన్ యస్ శ్రీనివాస్ చేన్ మల్లు తదితరులు పాల్గొన్నారు

## చేపలు, చికెన్, మాంసం దుకాణాలపై విస్తృత తనిఖీలు 12 కేసులు నమోదు

**-తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్**

**తెలంగాణ పత్రిక జనవరి 18:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో వినియోగదారుల హక్కుల పరిరక్షణలో భాగంగా, ఆదివారం తూనికలు కొలతలు శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం సంత ప్రాంతం, కొత్తగూడెం పట్టణం అన్నపూరెడ్డిపల్లి మండలంలోని చేపలు, చికెన్, మాంసం విక్రయ దుకాణాలపై విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించడమైందని తూనికలు కొలతలు శాఖ అధికారి కే. మనోహర్ తెలిపారు. ఈ తనిఖీలలో తూనికలు కొలతల చట్టం, సంబంధిత నిబంధనలను ఉల్లంఘిస్తూ ధృవీకరణ లేని తూకపు యంత్రాలు వినియోగించడం, సరైన ముద్రలు లేకుండా తూకాలు నిర్వహించడం, కొలతల్లో తేడాలు చూపించడం వంటి అక్రమాలు గుర్తించబడినట్లు తెలిపారు. ఈ ఉల్లంఘనలపై మొత్తం 12 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. తూనికలు కొలతల చట్టాన్ని ఉల్లంఘించిన వ్యాపారులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన స్పష్టం చేశారు. వినియోగదారులను మోసగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు.అన్ని వ్యాపారులు తప్పనిసరిగా ప్రభుత్వ ధృవీకరణ పొందిన తూకపు యంత్రాలనే వినియోగించాలని, నిర్ణీత కాలవ్యవధిలో పునఃధృవీకరణ చేయించుకోవాలని సూచించారు. వినియోగదారులు కూడా తూకాల్లో అక్రమాలు గమనించినట్లయితే జిల్లా తూనికలు కొలతలు శాఖ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని కోరారు.భవిష్యత్తులో కూడా జిల్లాలోని సంతలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్ తెలిపారు.

## బిజెపి విజయానికి కృషి చేద్దాం



**సంగారెడ్డి జనవరి 18 తెలంగాణ పత్రిక..**

సంగారెడ్డి లో బిజెపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరం పులకరిని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ పట్టణ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బిజెపి వరుసగా మూడుసార్లు మున్సిపల్ చైర్మన్ గిటార్నీ కైవసం చేసుకున్న చరిత్ర ఉందని గుర్తు చేశారు, మూడుసార్లు కైవసం చేసుకున్నటువంటి బిజెపిని ఇప్పుడు కూడా కైవసం చేసుకునే పరిస్థితిలో మనం ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. మూడు పార్టీల మధ్య ఉన్నటువంటి మన బిజెపి పార్టీ ముందంజలో ఉందని సంగారెడ్డి పట్టణ పీఠాన్ని బిజెపి తెలుసుకోవాలని సమావేశంలో ఆయన తెలిపారు. ఈసారి కూడా చైర్మన్ గిటాన్ని సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. ఎవరు ఏం చేసినా బీజేపీ యొక్క ఫలితమే అని బిజెపి లేకపోతే ఏ రాష్ట్రాల్లో పనులు అవని ఆయన తెలిపారు ఇలాంటి అప్పుడు మనము సంగారెడ్డి పీఠాన్ని దైవసం చేసుకోవాలని తెలియజేశారు.

# ఎస్ఐఎస్ఎఫ్2026 కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**-ఈనెల 19న ప్రారంభానికి సిద్ధమైన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2026....**
**-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**పటాన్చెరు నియోజకవర్గం జనవరి 18 తెలంగాణ పత్రిక**






దక్షిణ భారతదేశంలో విద్యార్థుల శాస్త్రీయ ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ (ఎస్ఐఎస్ఎఫ్)2026 కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఈనెల 19 నుంచి 23 వరకు రామచంద్రపురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో ఈ సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. దక్షిణ భారతదేశానికి చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి ఎంపికైన 210 నూతన శాస్త్రీయ ఆవిష్కరణలు ఈ సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాల శాస్త్రవేత్తలు తమ ప్రతిభను చాటిచెప్పేలా 210 ఎగ్జిబిట్స్ తో పాటు ఎన్ జి ఓల ద్వారా 40 సైన్స్ స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లుపేర్కొన్నారు. నూతన ఆలోచనలు, పరిశోధనలతో రూపొందిన ఈఆవిష్కరణలు శాస్త్ర సాంకేతికతకు చేయూత నిస్తూ, విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సైన్స్ ఫెయిర్‌ను జనవరి 19న (సోమవారం) ఉదయం 10 గంటలకు రాష్ట్ర మంత్రులు,ప్రజా ప్రతినిధులు,ఉన్నత స్థాయి అధికారులు అధికారికంగా ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు. సైన్స్ ఫెయిర్‌ను పకడ్బందీ ఏర్పాట్లతో, భద్రత, వసతులు, సందర్శకుల సౌకర్యాల పరంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సందర్శకులకు ప్రవేశం కల్పించనున్నట్లు వెల్లడించారు. సైన్స్ ఫెయిర్‌ను అధికారులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ఉపాధ్యాయులు, బాల మేధావులు, శాస్త్ర సాంకేతిక అభిమానులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు, ఆసక్తి గల ప్రతి ఒక్కరూ ప్రత్యక్షంగా తిలకించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# అభిమానుల మధ్యలో జన్మదిన వేడుకలు

**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) జనవరి 18**





కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కల్వకుర్తి క్యాంపు కార్యాలయ ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. అభిమానులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి వారి సమక్షంలో కేక్ కట్ చేశారు. కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే పాలమూరు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి ని అభిమానులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలకు, అభిమానులకు, పట్టణ ప్రజలకు అభివాదం తెలుపుతూ ముందుకు సాగారు.ఈ సందర్భంగా పలు ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ మొదలుకొని పాలమూరు చౌరస్తా హైదరాబాద్ చౌరస్తా వరకు సెంటర్లలో ఫ్లెక్సీ లు, కట్ అవుట్ లు కట్టి వారి అభిమానాన్ని చాటుకున్నారు. పలు సేవా కార్యక్రమాలతో సంబరాలు జరిపి, మార్కెట్ యార్డులోని రైతులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తన పుట్టిన రోజున అన్నదానం, వైద్య శిబిరాలు, పండ్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐద్వా ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి

**-జనవరి 25న భాగ్యనగరానికి తరలిరండి.**
**-ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి.**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 18**



తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో జనవరి 25 నుండి 28 వరకు జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆల్ ఇండియా మహాసభలు జరుగుతున్నాయని, ఈ మహాసభల సందర్భంగా 25వ తేదీన హైదరాబాదులో గొప్ప బహిరంగ సభ జరగనున్నదని, ఈ బహిరంగ సభకు మహిళలు వేలాదిగా తరలి రావాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం జ్యోతి పిలుపునిచ్చారు. ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం నాదెళ్ల లీలావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె ప్రసంగించారు. సమాజంలో సగభాగమునకు పైగా ఉన్న స్త్రీలు తీవ్ర అణచి వేతకు గురవుతున్నారని,లైంగిక వేధింపులు, అత్యాచారాలకు గురవుతున్నారని అన్నారు. మహిళల హక్కుల కోసం, చట్టాల రక్షణ కోసం ఐద్వా దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తోందని గుర్తు చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తోందని, సనాతన ధర్మం పేరుతో మహిళలను పాతకాలం పరిస్థితిలకు నెట్టి వేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. నేటి పరిస్థితులలో స్వేచ్ఛ,సమానత్వం, స్త్రీ విముక్తి, ప్రజాస్వామ్యం,నినాదాలతో ఐద్వా ముందుకు పోతుందని అన్నారు. మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఐద్వా అఖిలభారత మహాసభలు హైదరాబాదు నగరంలో జరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 25న జరిగే బహిరంగ సభకు మహిళలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి, వై పూర్ణిమ దేవి, పట్టణ కమిటీ సభ్యులు ఉస్తెల జ్యోతి, జి నాగలక్ష్మి కే రమణ చెన్నూరి వెంకటరమణ సుశీల ఎస్ కే చోటిమా కనక డి నాగలక్ష్మి సరోజినీ సిహెచ్ ధనలక్ష్మి ఎస్ రమా తదితరులు పాల్గొన్నారు.

# పాటిమీదిగూడెం లో దుప్పట్ల పంపిణీ






**-రాబిన్ హుడ్ ఆర్మీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో**

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 18. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, గాజుల గట్టు గ్రామపంచాయతీలోని పాటిమీది గూడెంలో, రాబిన్ హుడ్ ఆర్మీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో, దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో వృద్ధులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో సహా మొత్తం 45 పై చిలుకు వారికి దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పూర్తిగా సేవాభావంతో, హైదరాబాద్‌కు చెందిన వ్యక్తిగత దాతలు అలాగే ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ వారి సహకారంతో నిర్వహించారు. చలి కాలంలో గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు అవసరమైన మౌలిక సహాయాన్ని అందించి, మానవీయ విలువలను బలపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన బూసారపు రమేష్, రాబిన్ హుడ్ ఆర్మీ గ్రామీణ/గిరిజన ప్రతినిధిగా హాజరై, గ్రామస్థులతో మమేకమై సేవా కార్యక్రమాన్ని ముందుండి విజయవంతముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటుగా, బూసారపు శశి కుమార్, ఎలికటి వెంకన్న, పడిగే రమేష్, బట్టు సుధీర్, కామగాని చంద్రమౌళి, డి.ఎస్. బాలు నాయక్, బోడ రవి, ఎలికటి కార్తీక్, తదితరులు పాల్గొని. ఈ సేవా కార్యక్రమాన్ని మద్దతు తెలిపారు.కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ పెద్దలు కూడా ఈ సేవా కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు.

# మున్సిపల్ 'నగారా'.. హస్తం జోరు!

**- పాలేరులో మారుతున్న సమీకరణాలు..**
**కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నేతల వలస**
**- మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిన గుర్రాలపాడు నేత బుర్ర మహేష్**

తెలంగాణ పత్రిక జనవరి 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో





ఖమ్మం : జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగకముందే రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఏదులాపురం మున్సిపాలిటీపై పట్టు సాధించడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ప్రభుత్వ ప్రజారంజక పాలన, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కీలక నేతలు హస్తం గూటికి చేరుతుండటంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం ఖమ్మంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో జరిగిన చేరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఆపరేషన్ ఆకర్ష్.. లక్ష్యం ఏదులాపురమే! రాబోయే ఎన్నికల్లో ఏదులాపురం మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే ధ్యేయంగా మంత్రి పొంగులేటి వ్యూహరచన చేస్తున్నారు. ఇందులో భాగంగా గుర్రాలపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కీలక నేత బుర్ర మహేష్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. క్షేత్రస్థాయిలో పట్టున్న నాయకులు పార్టీలోకి రావడం మున్సిపల్ పోరులో కాంగ్రెస్ విజయానికి బాటలు వేస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నాం" అని పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ లబ్ధిని ప్రతి గడపకూ చేరవేసే బాధ్యత కార్యకర్తలపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు బొల్లం వెంకన్న, కొర్ని సీతారాములు, తీగల శివ, దుంపల నాగరాజు, బొబ్బల రాంబాబు, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిపేట ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఆది శ్రీనివాస్







**-ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నా**
**-ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా..**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 18

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేట మాఘ అమావాస్య జాతర ఉత్సవంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భీముని మల్లారెడ్డిపేట ఆంజనేయ స్వామి వారినీ దర్శనం చేసుకోవడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు ప్రజలందరూ సుభిక్షంగా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని రైతులకు మంచిగా పంటలు పండాలని ఆ స్వామి వారిని వేడుకున్నట్లు ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ అన్నారు, ఇక్కడి ఆలయ సమస్యలను గ్రామ పాలకవర్గం ఆలయ కమిటీ పూజారి తన దృష్టికి తీసుకొచ్చారని ఆలయ సమస్యలతో పాటు బ్రిడ్జి నిర్మాణం అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డితో చర్చించి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు, తనను ఆహ్వానించిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి, గుడి కమిటీ ,గ్రామ పెద్దలకు ఆది శ్రీనివాస్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు, ఆది శ్రీనివాస్ వెంట బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ అమీద్ ,గ్రామ సర్పంచ్ మహేష్, ఉపసర్పంచ్ బాబు, గుడి కమిటీ అధ్యక్షుడు జక్కు నారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి ,మాజీ సర్పంచ్ రవి ,వీడీసీ అధ్యక్షుడు రాజిరెడ్డి గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు





**- ఎవరూ నిరుత్సాహ పడవద్దు**
**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్ టౌన్,జనవరి18(తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కష్టపడి పనిచేసిన సీనియర్ నాయకులు కార్యకర్తలకు తప్పకుండా నామినేటెడ్ పదవులు దక్కుతాయని వారి శ్రమ కష్టం వల్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్రావు పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడ్డ వారందరికీ తగిన న్యాయం చేస్తుందని అందుకు తాను ముందుండి అన్ని విధాలా సహకరిస్తానని పేర్కొన్నారు. నామినేటెడ్ పదవులు దక్కేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. ఆదివారం సాయంత్రం 29వ డివిజన్ కిసాన్ నగర్ లో కాంగ్రెస్ నాయకుడు తాండ్ర శంకర్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డివిజన్ కార్యాలయాన్ని రాజేందర్ రావు ప్రారంభించారు. అనంతరం బస్తిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు డివిజన్ కాంగ్రెస్ నాయకులు మహిళలు ప్రజలు రాజేందర్రావుకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. 29వ డివిజన్ కిసాన్ నగర్ లో రాజేందర్రావు ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెలిచాల రాజేందర్రావు మాట్లాడుతూ సర్వే ఆధారంగా అధిష్టానం టికెట్లు కేటాయిస్తుందని తెలిపారు. అన్నింటినీ పరిగణలోకి తీసుకొని టికెట్లను అందిస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు నిరంతరం శ్రమించిన జీడి రమేష్ కల్వల రామచందర్ మహేష్ లాంటి సీనియర్ నేతలకు నామినేటెడ్ పదవులు దక్కేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తాను ప్రమాణం చేసి ఈ విషయాన్ని మనస్ఫూర్తిగా చెబుతున్నానని తెలిపారు. అనేక ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీలో కష్టపడుతున్నారని వారి కష్టానికి ఫలితం కొద్ది రోజుల్లో దక్కనుందని ఉందని రాజేందర్రావు పేర్కొన్నారు. కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని వారిని ఆర్థికంగా రాజకీయంగా అన్ని విధాలా బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. ఎవరు కూడా నిరుత్సాహపడవద్దని కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ముందుండి కృషి చేయాలని కోరారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికీ విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. బస్తి బాట కార్యక్రమానికి డివిజన్ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాండ్ర శంకర్ బాబు, గసికంటి కుమారు,జీడి రమేష్ గండి రాజేశ్వర్ గండి శ్యామ్, గండి గణేష్,కాసారపు కిరణ్ కుమార్, గోశిక శంకర్, సముద్రాల అజయ్,వడ్లూరి శ్రీనివాస్, వివిధ కుల సంఘాల నాయకులు, ఇతర నాయకులు, మహిళలు డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏడుపాయలలో పటిష్ట పోలీస్ బందోబస్తు

**-మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్**



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 18 జనవరి

మాఘ అమావాస్య సందర్భంగా ఏడుపాయలలో భక్తుల సౌకర్యార్థం పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ బందోబస్తు ఏర్పాట్లను మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, భద్రతా చర్యలు, మహిళా భక్తుల రక్షణ తదితర అంశాలపై అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జాతరను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

## పాపన్నపేటలో పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



పాపన్నపేట, ప్రతినిధి జనవరి18:(తెలంగాణ పత్రిక):

మండల కేంద్రమైన పాపన్నపేటలో ఆదివారం రోజు పద్మశాలి సంఘం 2026సం.క్యాలెండర్ ను పద్మశాలి సంఘం వద్ద ఆవిష్కరించినట్లు పాపన్నపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లందేశి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా,ఆర్థికంగా అన్ని రంగాలలో రాణించాలన్నారు.పద్మశాలి ఐక్యత కోసం ప్రతీ ఒక్కరూ పాటు పడాలని రాజకీయంగా ఎదగాలంటే ప్రతీ పద్మశాలి తమ కులం సభ్యులకే మద్దతు పలకాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు కొడపాక శివశంకర్,పోల శ్రీనివాస్, బద్దాపురం సంగమేశ్వర, బీకొండ జోగయ్య,తూర్పు రాములు,పల్లె లక్ష్మణ్,మధునాల అరవింద్,బీకొండ కిరణ్, చామంతుల నాగరాజు,. బద్దాపురం రాజు,పల్లె సాయి కిరణ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల గ్రామ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులుగా నారోజు నరేష్ చారి ఎన్నిక



గంపరావు పేట తెలంగాణ పత్రిక జనవరి 18

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామ విశ్వకర్మ ఐక్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా నారోజు నరేష్ చారి,ఉపాధ్యక్షులు కోడిమోజు దశరథం, ప్రధాన కార్యదర్శి కోడిమోజు బ్రహ్మాచారి, కోశాధికారి దురుసోజు సంతోష్ చారి, సలహాదారులు దురుసోజు నర్సింహ్మా చారి,కోడిమోజు లక్ష్మణాచారి, రాజేశం, రాజాం, వెంకటస్వామి, బాలకృష్ణ, రవీందర్ లను ఇకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం నూతన అధ్యక్షులు నరేష్ చారి సంఘ అభివృద్ధి కోసం పాటుపడతానని తనకు సంఘ సభ్యులు సహకరించాలని తనకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో విశ్వకర్మ కుల బాంధవులు పాల్గొన్నారు.

## విద్యాపీఠంలో ఉచిత నృత్య సంగీత శిక్షణ కార్యక్రమాలు



సంగారెడ్డి జనవరి 18 తెలంగాణ పత్రిక న్యూస్...

సంగారెడ్డి మండలం పసల్వాది శివారులోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఆదివారం ఉచిత నృత్య సంగీత, కీబోర్డ్ శిక్షణ శిబిరం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు నేర్పించడమే లక్ష్యమని పీఠాధిపతి మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. ప్రతి ఆదివారం జరిగే ఈ కార్యక్రమానికి నేర్చుకోవాలని ఆశ కలిగి ఉన్న విద్యార్థిని విద్యార్థులు హాజరు కావలసిందిగా కోరారు. ప్రతి ఆదివారం జరిగే సంగీత నృత్య, మరియు కీబోర్డ్ శిక్షణ శిబిరం ఉచితంగా నేర్పించడం జరుగుతుందని ఇలాంటి రుసుము లేకుండా విద్యాపీఠం నందు జరిగినటువంటి ఉచిత కార్యక్రమానికి రావాల్సిందని కోరారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి



చిలుకూరు జనవరి 18: ( తెలంగాణ పత్రిక )

మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ సీఎం స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా, టిడిపి రాష్ట్ర నాయకులు కొల్లు నరసయ్య, టిడిపి మండల అధ్యక్షుడు కొల్లు సత్యనారాయణ, వారు మాట్లాడుతూ, ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమ కోసం ఎన్టీఆర్ ఎన్నో విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు, ఆయన ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని కొనియాడారు , ఈ కార్యక్రమంలో, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు గుండు వీరబాబు, వార్డు మెంబర్స్ మరీదు శీను, తలారి పుల్లారావు, బెల్లంకొండ లక్ష్మయ్య, కొండ సోమయ్య, కొల్లు భాస్కర్, మాజీ వార్డ్ మెంబర్స్ షేక్ మస్తాన్, అల్లి కోటయ్య, కైలాసపు శ్రీనివాసరావు, షేక్ ఖాజా, సిద్దెల శ్రీనివాసరావు, పట్ట నాగరాజు, కొండ హరీష్, అమరవారపు శ్రీమన్నారాయణ, గుండు నాగరాజు, మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు,

## ఖమ్మం సభకు భారీగా తరలిన సిపిఐ శ్రేణులు

దేవరుప్పుల, జనవరి 18 (తెలంగాణ పత్రిక):



సిపిఐ పార్టీ వంద సంవత్సరాల అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల నుంచి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో ఖమ్మం కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి రెండు బస్సులలో 110 మంది కార్యకర్తలు ఖమ్మంలో జరుగు భారీ బహిరంగ సభకు తరలిరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు బిల్లా తిరుపతిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య, నాయకులు బెజగం ఎల్లయ్య, ఎడ్ల సోమనారాయణ, గొడిశాల శ్రీనివాస్, సిహెచ్ రమేష్, ఆగయ్య, పాక సోమయ్య , హమాలి సంఘ నాయకులు, భవన నిర్మాణ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.టి రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సర్పంచ్ వేమూరి సత్యనారాయణ.

మునగాల : జనవరి 18(తెలంగాణ పత్రిక)



మునగాల మండలం నర్సింహాపురం గ్రామంలో నందమూరి తారక రామారావు 30వ వర్థంతి సందర్భంగా సర్పంచ్ వేమూరి సత్యనారాయణ పాల్గొని విగ్రహానికి గజ మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, తెలుగు దేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కేశబోయిన నాగరాజు,నూతన కార్యవర్గ సభ్యులు వీరబోయిన వీరాస్వామి, మారేపల్లి శ్రీను, కిన్నెర మనోజ్, ఎన్టీఆర్ అభిమానులు కారంగుల సైదులు, అల్లి చిన్న రామయ్య, వీరబోయిన వినోద్, అల్లి చిన్న వెంకయ్య, వీరబోయిన నారయ్య, అయినాల వాసు, పుల్లూరి ఆదినారాయణ, చిన్న యాదగిరి, నాగరాజు, హరీష్. మనోజ్, సతీష్, వెంకన్న గిరి, రామయ్య,గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

-ఎన్టీఆర్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో.....

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 18:

కోటగిరి మండల కేంద్రంలోని మిర్జాపూర్ క్యాంపు నందు ఎన్టీఆర్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సర్పంచ్ బర్ల మధుకర్ ఏఎంసీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు రాష్ట్ర నాయకుల పోచారం సురేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..... తెలుగు ప్రజల ఆరాధ్య దైవం తెలుగుదేశ పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తారక రామారావు అని గుర్తు చేశారు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చేసిన



హయాంలో రెండు రూపాయల కిలో బియ్యం అమలు చేసిన ఘనత నందమూరి తారక రామారావుదే అని పేర్కొన్నారు. యువకులకు రాజకీయంగా ఎదుగటానికి ఆయన స్ఫూర్తి ఎంతగానో ఉందన్నారు. సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మొట్టమొదట వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ వారి అడుగుజాడలు నడవాలని యువతకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు పత్తి లక్ష్మణ్ ఎజాజ్ ఖాన్ సొసైటీ చైర్మన్లు డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి కూచి సిద్దు మాజీ ఎంపీటీసీ కొట్ట మనోహర్ మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్ సీనియర్ నాయకులు బీర్కూర్ గంగాధర్ పంది ముక్కుల సాయిలు తేల్ల రవికుమార్ శంకర్ గౌడ్ ఎన్టీఆర్ అభిమాన సంఘ అధ్యక్షులు దొప్పల పూడి శ్రీధర్ బాబు కార్యదర్శి దమ్మలపాటి ఉదయ్ భాస్కర్ రామాలయ అధ్యక్షులు దమ్మలపాటి చౌదరి కార్యదర్శి రొట్టెంపూడి శివ ఎన్టీఆర్ అభిమాన సంఘ సభ్యులు కొల్లూర్ రమేష్ వేములపల్లి ఆనంద్ నార్ల సాయి శ్రీనివాస్ రూపా పార్వతి వెంకటరమణ శ్రీలక్ష్మి మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు ఎన్టీఆర్ అభిమాన యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండగ సందర్భంగా చందూర్ గ్రామ సర్పంచ్ మాధురి మాధవరెడ్డి తమ పాలకవర్గానికి ఘన సన్మానం చేశారు

తెలంగాణ పత్రిక. జనవరి 18:

నిజాంబాద్ జిల్లా బోధన్ డివిజన్లోని చందూరు మండల గ్రామ సర్పంచ్ ఈరోజు సంక్రాంతి పండగ సందర్భంగా తమ వార్డు మెంబర్లతో పాటు గ్రామ సర్పంచ్ మాధురి మాధవరెడ్డి గారికి మహారాజ్ కాలనీ వాసులు సంక్రాంతి పండుగ సందర్భంగా సర్పంచ్ గారికి శాలువా కప్పి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఉప సర్పంచ్ సురేఖ సాయిలు గారికి శాలువా కప్పి పూలదండలు వేసి మరియు అలాగే కాలనీ వాసులకు కొందరికి మరియు గ్రామ పెద్దలకు సన్మానం చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేసి ఈ సంక్రాంతి పండగ అందరికీ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని సర్పంచ్ గారు మాట్లాడం జరిగింది అలాగే గ్రామ ప్రజలకు మహారాజ్ కాలనీవాసులకు భోగి పండుగ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఈ నెల 20న ఛలో ఇందిరా పార్క్ - పోరు దీక్ష ను విజయవంతం చేద్దాం

-తెలంగాణ ఉద్యమ కళాకారులను ప్రభుత్వం గుర్తించి ఉద్యోగ అవకాశం కల్పించాలి.

-నీలహల్లి చరణ్ మాదిగ తెలంగాణ ఉద్యమ సీనియర్ కళాకారుడు

జోగులాంబ గద్వాల ప్రతినిధి (తెలంగాణ పత్రిక)18/01/26

జోగులాంబ గద్వాల జిల్లా ఈనెల 20వ తేదీన హైదరాబాద్ నగరంలోని ఇందిరాపార్క్ దగ్గర తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించబోయే పోరుదీక్ష సభకు సంబంధించిన గోడపత్రికలను జిల్లా కళాకారులు కలిసి ఆదివారం గద్వాల పట్టణంలోని ఆలూరు ప్రకాష్ గౌడ్ కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా జిల్లా కళాకారులు పోరు దీక్ష గోడ పత్రికలను విడుదల చేయించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమపోరు సీనియర్ కళాకారుడు నీలహల్లి చరణ్



మాట్లాడుతూ....నాటి ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో తెలంగాణ కు జరుగుతున్న మోసాలను, అన్యాయాలను ఎప్పటికెప్పుడు ఎండగడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుటకై గ్రామ గ్రామాన గొంగడి భుజాన వేసుకొని చంకన డప్పును ధరించి తెలంగాణ రాష్ట్రంకు జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను పాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచిన కళాకారులకు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన కానీ తెలంగాణ ఉద్యమ కళాకారులకు ప్రభుత్వ సాంస్కృతిక సారథి లో ఉద్యోగాలు రాకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంకై పోరాడిన కళాకారులను గుర్తించి ప్రభుత్వ సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలనే డిమాండ్ తో ఈనెల 20న హైదరాబాద్ నగరంలోని ఇందిరాపార్క్ దగ్గర తెలంగాణ ఉద్యమ కళాకారుల సారథ్యంలో పోరు దీక్షను చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలోని కళాకారులందరూ కూడా తరలిరావాలని,పోరు దీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ జిల్లా సీనియర్ కళాకారులు ద్యాం వెంకటన్న,వాల్మీకి,చింతరేవుల ఆంజనేయులు,డప్పు రంగస్వామి,చిన్నపాడు నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## మొగుడంపల్లి లో ముగిసిన క్రికెట్ ఛాంపియన్ లీగ్-2







-ముఖ్య అతిథిగా పాల్గొన్న జహీరాబాద్ టౌన్ సి.ఐ శివలింగం

తెలంగాణ పత్రికజహీరాబాద్ (ప్రతినిధి) జనవరి 18,

జహీరాబాద్ నియోజకవర్గం లోని మొగుడంపల్లి మండల కేంద్రంలో ఛాంపియన్ లీగ్-2 ను గత రెండు సంవత్సరల నుండి బోయిని విష్ణు మరియు నూతనంగా గెలుపొందిన బోయిని రాజు(మాజీ సైనికులు) అధ్యక్షతలో నిర్వయించడం జరిగింది.అలాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించి యువతను ప్రోత్సహించడం జరిగింది. అందులో భాగంగా ముఖ్య అతిథిగా జహీరాబాద్ టౌన్ సి.ఐ శివలింగం గారు మరియు టౌన్ ఎస్.ఐ వినయ్ కుమార్ గారు, చిరాగ్ పల్లి ఎస్.ఐ రాజేందర్ రెడ్డి, కోహీర్ ఎస్.ఐ నరేష్ గారు మరియు మండలం లోని గ్రామ సర్పంచ్ లు పాల్గొనడం జరిగింది. ఫైనల్ లో గుడుపల్లి గ్రామంలోని సాయి పరివార్ వార్సెస్ మంద గుబడి తాండ పోటీలో పాల్గొని మొదటగా బ్యాటింగ్ ఆడిన మంద గోబడి తాండ టీమ్ భారీ స్కోర్ ను చేసి గుడుపల్లి గ్రామ సాయి పరివార్ టీమ్ పైన గెలుపొంది 50,000/-రూపాయలు(విన్నర్ ప్రైజ్ మని గెలుపొంది కప్ ని దక్కించుకొన్నారు. రన్నర్ అఫ్ గా సాయి పరివార్ టీమ్ నిలిచింది. అనంతరం జహీరాబాద్ టౌన్ సి.ఐ శివలింగం మాట్లాడుతూ యువత ఎప్పుడు ఆటల్లో ముందు ఉండాలని, అప్పుడే ఆరోగ్యంతో ఉంటారని చెడు అలవాట్లకు బానిసలూ కావొద్దని చెప్పారు.యువత మొబైల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని ఎప్పుడు మొబైల్ ఫోన్ లో ఉంటూ సమయాన్ని వృధా చేయకూడదని అన్నారు.అందులో భాగంగా(arrive ALIVE)గురించి కూడా యువతకు చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు డీజీపీ నిర్వహించిన దానిని గుర్తు చేస్తూ డ్రైవింగ్ చేసేటప్పుడు డ్రంక్ డ్రైవ్,సీట్ బెల్టులు, మొబైల్ ఫోన్ లు మాట్లాడుకొంటూ వాహనాలు నడపకూడదని ఆయన అన్నారు. అనంతరం మొగుడంపల్లి సర్పంచ్ రాజు గారు మాట్లాడుతూ ఇలాగే ప్రతి సంవత్సరం తనవంతు సహాయ,సహకారం యువతకు ఉంటుందని మండలం లోని యువత స్పోర్ట్స్ లో పాల్గొనాలని అన్నారు.

## మాఘ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని కాళీమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 18 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల పరిధిలోని జలాల్పూర్ గ్రామ శివారులో వెలిసిన శ్రీ కాళీమాత దేవాలయంలో ఆదివారం భక్తులతో కిటకిటలాడింది మాఘ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో విశేష పూజలు, హోమాలు నిర్వహించారు తెలంగాణ రాష్ట్రంలోనే అతి ఎత్తయిన భారీ కాళీమాత విగ్రహం ఇక్కడ కొలువై ఉండడంతో ఉమ్మడి మెదక్ జిల్లా నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు



# స్వప్రయోజనాలు కోసమే సస్పెండ్ నాటకం

-కాంగ్రెస్ బహిష్కృత నేతలు పిల్లుట్ల బక్కయ్య, కట్టా వెంకట్ రెడ్డి, కోదూరు వెంకన్న

మాడ్గులపల్లి/నల్గొండ/జనవరి 18:(తెలంగాణ పత్రిక):-

తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసమే మాడ్గులపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తమను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నాయకులు పిల్లుట్ల బక్కయ్య, కట్టా వెంకటరెడ్డి, కోదూరు వెంకన్న,లు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో కర్ణం లింగయ్య నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో మాడ్గులపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తనకు పోటీ చేసే అవకాశం కల్పించగా మంత్రి నిర్ణయానికి విరుద్ధంగా ప్రస్తుత సర్పంచ్ ఆరూరి నరేష్ నామినేషన్ వేయడం జరిగింద ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తాను పోటీ నుండి వైదొలికి అరూరి నరేష్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించడమే కాకుండా వ్యక్తిగతంగా రూ .లక్ష రూపాయలు ఖర్చు చేసి గెలిపించడం జరిగిందన్నారు. ఓడ ఎక్కినంత సేపు ఓడ మల్లయ్య, ఓడ దిగాక బోడ మల్లయ్య అన్న చందంగా స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న గౌడ్ ల ప్రవర్తన ఉందని పిల్లుట్ల బక్కయ్య ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల సందర్భం గా పార్టీ ఇచ్చిన డబ్బులను కొందరు తమ వద్దనేఉంచుకొని కాలయాపన చేస్తుండగా లెక్కలు చెప్పమని ప్రశ్నించి నందుకే పొమ్మనలేక పొగబెట్టినట్లుతమపై సస్పెండ్ నాటకం ఆడుతున్నారన్నారు. గతంలో గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వకుండా ప్రత్యర్థి పార్టీకి మద్దతు తెలిపి ఓట్లు వేయించిన నాయకులపై ఎందుకు చర్య తీసుకోలేదో సమాధానం చెప్పాలనిఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ విధానాలకు కట్టుబడి ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తమపై కావాలనే కొందరు స్వార్ధపరులు జట్టుగా ఏర్పడి తమకు కోరగాని కొయ్యగా మారామనే నేపంతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం అనైతికమన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేశామనే ఆరోపణలను ఖండించారు. దమ్ముంటే తమపై చేసిన ఆరోపణలను రుజువు చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ నుండి తమను సస్పెండ్ చేసే అధికారం ఎవరికి లేదన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి ఉంటే ఆ పార్టీలోకి మారే మండల కేంద్రానికి చెందిన కట్టా సిద్ధార్థ రెడ్డి పన్నిన కుట్రలో భాగమే కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే నాయకుల ను బహిష్కరించడం అన్నారు. తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ నుండి తమను బహిష్కరిస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని భేషరతుగా వెనక్కు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



# కలెక్టరేట్ నాలుగు మున్సిపాలిటీ లో ప్రజావాణి తాత్కలితంగా వాయిదా

-తాసిల్దార్ కార్యాలయలలో యధావిధిగా ప్రజావాణి
-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

జనవరి 18 (తెలంగాణ పత్రిక)

మున్సిపాలిటీ ఎన్నికల సన్నహాకా పనులలో అధికారుల నిమగ్నమైనందువల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ కార్యాలయంతో పాటు నాలుగు మున్సిపల్ ఏరియాలో వాయిదా వేసినట్టు ,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక పనులు ముఖ్యమైన కార్యకలాపాలలో జిల్లా స్థాయి అధికారులు నిమగ్నమై ఉన్న నేపథ్యంలో, ఈ నెల 19 న నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని మెదక్ జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంతో పాటు నాలుగు మున్సిపాలిటీ ఏరియాలలో ప్రజావాణి తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు. మిగతా మండలాలలో తాసిల్దార్ కార్యాలయాల్లో యధావిధిగా ప్రజావాణి కొనసాగుతుందని కలెక్టర్ వెల్లడించారు.ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.



# తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

కోదాడ : జనవరి 18 (తెలంగాణ పత్రిక)

తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతిని శనివారం కోదాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడా హాక్ కమిటీ సభ్యులు ఓరుగంటి ప్రభాకర్ పార్టీ నాయకులతో కలిసి ఖమ్మం క్రాస్ రోడ్ లో మున్సిపాలిటీ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల్లో రాజ్యాధికారానికి పెద్ద పీట వేసి పేద ప్రజలకు అనేక సంక్షేమ ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషియాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏటుకూరి రామారావు, సీనియర్ నాయకులు మాజీ పట్టణ అధ్యక్షులు గుళ్లపల్లి సురేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, మోతే మండల పార్టీ అధ్యక్షులు కోడె వాసు, ఏటుకూరి సురేష్, కోదాడ రేవంత్ రెడ్డి, సైదయ్య గౌడ్, కొదటి గురవయ్య, గంధం రామకృష్ణ, ముంద్ర రవికుమార్, షేక్ హబీబ్, ఏడుకొండలు, బాబా షర్ఫుద్దీన్, సజ్జ రామ్మోహన్, వనపర్తి నాగేశ్వరరావు, కొత్త రాంబాబు, చావ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల కొరకు పని చేసే వారిని గెలిపించాలి

-పార్టీల మోసాలను ప్రజలు గుర్తించాలి
-విలేకరుల సమావేశంలో జూలకంటి

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 18:(తెలంగాణ పత్రిక):-

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నిరంతరం ప్రజల కోసం పనిచేసే ప్రజా సేవకులను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వాటి పరిష్కారం బాధ్యతగా పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలంటే ఓటర్లను ప్రలోభాలను పెట్టి డబ్బు, మద్యంతో మభ్యపెట్టి ప్రజలను మరిచిపోతారని అలాంటి వారి పట్ల ఓటర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటు చాలా విలువైందని, అన్ని రకాలుగా పరిశీలించి సరైన అభ్యర్థిగా ఓటు వేస్తే వార్డుల్లో మంచి పాలన నడుస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లను మోసం చేసేందుకు కొన్ని పార్టీలు ఇందిరమ్మ ఇండ్ల పేరిట దరఖాస్తులను పంపిణి చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా కేవలం మిర్యాలగూడలో దరఖాస్తులను స్వీకరించి మభ్యపెడుతున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల విషయంలో లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ రెండు సంవత్సరాలుగా పంపిణి చేయలేదని విమర్శించారు. కొత్తగా ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల అధికారులు విడుదల చేసిన ఓటరు జాబితా, రిజర్వేషన్ శాస్త్రీయ పద్ధతిలో లేదని చెప్పారు. సమగ్రంగా విచారణ జరిపి ఓటరు జాబితాను సవరించి పారదర్శకంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని కోరారు. ఈ ఎన్నికల్లో కలిసొచ్చే వామపక్ష, ప్రజాతంత్ర, అభ్యుదయ భావాలు కలిగిన వారికి మద్దతు ఇస్తామన్నారు. బలం ఉన్న అన్ని చోట సీపీఎం పార్టీ పోటీ చేస్తుందన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, రాంచంద్రు, సాంబానాయక్, సత్యనారాయణరావు, శ్రీను, వాడపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మాఘమా (మౌని) అమావాస్య రోజు దక్షిణ కాశీలో పోటెత్తిన భక్తజనం

భిక్కనూరు,జనవరి18 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు పట్టణ కేంద్రంలో గల ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ సిద్ధరామేశ్వర స్వామి (స్వయంభులింగ)మహాక్షేత్రంలో మౌని మాఘమా అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం తెల్లవారుజాము నుంచే రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి దేవాలయంలో గల మూలభావిలో ప్రత్యేక స్థానాలు ఆచరించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి వారి మొక్కలను చెల్లించుకున్నారు,దేవాలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ, కొడకండ్ల సిద్ధగిరిశర్మ, న్యాలకంటి రాజేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఈ రోజున మాఘమా (మౌని)అమావాస్య రోజున మౌనంగా ఉండి భగవంతుని స్మరించుకోవడం వల్ల కలిగే ఫలితాలను భక్తులకు తెలియజేశారు,ఈ సందర్భంలో ప్రత్యేక భజనలు,పూజలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో సంతరించుకుంది.



# తూప్రాన్ నూతన ఎస్సైగా గంగరాజు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 18 (తెలంగాణ పత్రిక)



మెదక్ జిల్లా తూప్రాన్ నూతన ఎస్సైగా వి. గంగరాజును నియమిస్తూ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన శివానందం ఎస్బి ఎస్సై గా మెదక్ బదిలీ అయ్యారు.సిద్దిపేట సీసీఆర్బీ నుంచి వచ్చిన నూతన ఎస్సై గంగరాజుకు గతంలో వెల్దుర్తి,నర్సాపూర్, దుబ్బాకలో సబ్ ఇన్స్పెక్టర్ విధులు నిర్వహించారు . తూప్రాన్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- ఎస్ఐ హనుమాన్ నాయక్

చిలుకూరు జనవరి 18: ( తెలంగాణ పత్రిక )



చిలుకూరు మండలంలోని రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమాన్ని ఆదివారం కోదాడ జడ్చర్ల హైవేపై చిలుకూరు పోలీసు శాఖ రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని, నిర్వహించారు,ఈ సందర్భంగా ఎస్సై హనుమాన్ నాయక్ మాట్లాడుతూ, వాహనాదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యత మరియు ప్రమాదాల నివారణ మార్గాలను వివరించారు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపడం అతివేగం మరియు డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ ఫోను మాట్లాడటం వంటివి ప్రాణాంతకమని హెచ్చరించారు వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు సంకేతాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చని మరియు మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పైన చట్టరీత్యా చర్య తీసుకోబడిదని సూచించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు,

# భక్తుల కొంగుబంగారం దేవేంద్రుని గుట్ట దర్శనం



భిక్కనూరు జనవరి 18 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలో సమీపంలో గల దేవేంద్రుని గుట్ట జాతర భక్తులతో పోటెత్తింది,జిల్లాలోని నలుమూలాలతో పాటు వివిధ జిల్లాల నుండి మాఘమా( మౌని) అమావాస్య పురస్కరించుకొని ఆదివారం తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవాలయం సమీపంలో గల గుండంలో స్నానాలు ఆచరించి,ప్రత్యేక పూజలు, అభిషేకాలు,నైవేద్యాలు సమర్పించి వారి మొక్కలు చెల్లించుకున్నారు,ప్రతి ఏడాది మాఘమా(మౌని) అమావాస్య రోజు సాంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ జాతరకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది దేవేంద్రుని దర్శనంతో పంటల అభివృద్ధి, సంతాన భాగ్యం, ఆరోగ్యం వంటి కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం,దేవేంద్రుని గుట్ట జాతర భక్తుల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తూ గ్రామీణ సాంప్రదాయలకు ప్రతీకగా కొనసాగుతుంది,భక్తుల సౌకర్యార్థం అలయ కమిటీ సభ్యులు,త్రాగునీరు,భక్తులకు స్వామి వారి ప్రసాదం భోజన వసతులు కల్పించారు,భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరి సాయిగౌడ్,ఉప సర్పంచ్ చైతన్య కొండల్ రెడ్డి,వార్డు సభ్యుడు వడ్ల శ్రీనివాస్ చారి, పులిహోర దాతలు శ్రీమతి శ్రీ తుడుకు పద్మ వెంకటేశం,తొడుపునూరి స్వరూప,ఆంజనేయులు,పబ్బ బాలాజీ,త్రాగునీరు మినరల్ వాటర్ దాతలు పెంజర్ల సురేష్ రెడ్డి,మంద ఎల్లం,గోల్కొండ రవీందర్,పోచమ్మల అనిల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లూరి హనుమంత్ రెడ్డి, పెద్దోళ్ల అనిల్,ఆకుతోట దీపిచంద్, తదితరులు పాల్గొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# ఒడితల ప్రణవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

-11వ వార్డు మెంబర్ పల్లె నిఖిల గౌడ్‌కు ఘన సన్మానం.



హుజురాబాద్ జనవరి 18 (తెలంగాణ పత్రిక)

హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ నివాసం లో జమ్మికుంట మండలం కోరపెల్లి గ్రామానికి చెందిన పల్లె కుటుంబ సభ్యులు పల్లె లవ్ కుమార్ గౌడ్, విజయలక్ష్మి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల కోరపెల్లి గ్రామంలో 11వ వార్డు మెంబర్‌గా గెలుపొందిన పల్లె నిఖిల గౌడ్ ని ఒడితల ప్రణవ్ ఘనంగా సన్మానించారు. ప్రజల విశ్వాసంతో గెలిచిన నిఖిల గౌడ్ గ్రామ వార్డ్ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. గ్రామ స్థాయి నాయకులు ప్రజాసేవ పట్ల నిబద్ధతతో పని చేయడం అభినందనీయమని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉంటుందని ఒడితల ప్రణవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ు

# కాంగ్రెస్‌లో చేరి తప్పు చేశాను : మహిపాల్ రెడ్డి

-మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపు

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 18 తెలంగాణ పత్రిక



మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం తన ముఖ్య అనుచరులతో సమావేశమైన ఆయన, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, అప్పటి పరిస్థితుల కారణంగా కాంగ్రెస్ పార్టీలో చేరాల్సి వచ్చిందని, అయితే ఆ నిర్ణయం తప్పటడుగుగా మారిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌లో చేరినప్పటికీ తనకు గానీ, నియోజకవర్గానికి గానీ, ప్రజలకు గానీ ఎలాంటి లాభం జరగలేదన్నారు. తాను మూడుసార్లు బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచానని గుర్తు చేసిన ఆయన, ఆ పార్టీలోనే ఉండి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఇప్పటికీ పరిస్థితి చేజారలేదని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. ఐదు మున్సిపాలిటీల్లో 104 మంది కౌన్సిలర్లు ఉన్నారని, అన్ని వర్గాల వారీగా సమన్వయం చేసుకొని బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మరోవైపు మహిపాల్ రెడ్డి బీఆర్ఎస్ ముఖ్య నేతలతో సంప్రదింపుల్లో ఉన్నారన్న ప్రచారం ఊపందుకుంది. పార్టీ ఫిరాయింపుల కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో, ఆ అంశం తేలిన తర్వాత ఆయన తదుపరి రాజకీయ నిర్ణయం ఉంటుందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

# నేత్ర వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం : సర్పంచ్ మైదం జోగేశ్వర్

దేవరుప్పుల, జనవరి 18 (తెలంగాణ పత్రిక):



దేవరుప్పుల మండలం చిన్న మాదూర్ గ్రామంలో సికింద్రాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా సర్పంచ్ మైదం జోగేశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ గ్రామంలో 80 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 50 మందికి మందులను కంటి అద్దాలను పంపిణీ చేసి 20 మందికి కంటి సమస్యలను గుర్తించి వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మైదం జోగేశ్వర్ మాట్లాడుతూ తమ చిన్నమదూరు గ్రామంలో పుష్పగిరి యాజమాన్యం ఉచిత వైద్య సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయన పుష్పగిరి ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో స్వచ్ భారత్

-ఆదర్శ గ్రామమే లక్ష్యంగా ప్రతి ఆదివారం స్వచ్ఛభారత్

వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 18 (తెలంగాణ పత్రిక):





గ్రామాన్ని స్వచ్ఛంగా మార్చుకునేందుకు వెల్దుర్తి యువత నడుం బిగించింది. 'జై భీమ్ యూత్' ఆధ్వర్యంలో ఆదివారం వెల్దుర్తిలో భారీగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, ప్రధాన వీధుల్లోని చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. ప్రతి ఆదివారం ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని, వెల్దుర్తిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని యువకులు ప్రకటించారు.

# ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

-సముద్ర లింగాపూర్ లో మాఘ అమావాస్య జాతర సందర్భంగా

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 18




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ లో మాఘ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర దేవాలయం దగ్గర జరిగే జాతరకు వస్తున్న భక్తుల కోసం ప్రతి సంవత్సరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు నిర్వహిస్తారు అదే మాదిరిగా ఈ సంవత్సరము కూడా అన్న ప్రసాద కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ అన్న ప్రసాద భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వెంకట రత్నాపూర్ లో బీఆరెస్ పార్టీకి షాక్...!! సీఎమ్మార్ అధ్వర్యంలో మైనంపల్లి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 18 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా తూప్రాన్ మండలం వెంకటరత్నపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి తూప్రాన్ మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు

# మున్సిపల్ ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

-బిఎస్పీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్

(కరీంనగర్ జిల్లా తెలంగాణ పత్రిక ప్రతినిధి)



కరీంనగర్ బిఎస్పీ పార్టీ కార్యాలయంలో కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు ఊశ్శేందుల మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి అక్కి బాలకిషన్ మరియు జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఊశ్శేందుల మహేష్ మాట్లాడుతూ రానున్న కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ అభ్యర్థులను అన్ని డివిజన్ లలో పోటీ చేయించడానికి నిర్ణయించినట్టు వారు పేర్కొన్నారు.అదేవిదంగా కరీంనగర్ మున్సిపల్ ఎన్నికలలో పార్టీ జెండాను ఎగురవేస్తామని వారు తెలిపారు. జిల్లా ఇంచార్జ్ అక్కి బాలకిషన్, మాట్లాడుతూ కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల పరిధిలో వున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ అగ్ర వర్ణ పేదలలో ఉన్న బహుజన సమాజం మొత్తం బహుజన్ సమాజ్ పార్టీ వెంట ఉండాలని వారు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు.జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి కూడా ప్రజలను మోసం చేస్తూ మత తత్వ చిచ్చు పెట్టి ప్రజలను రెచ్చగొడుతుందన్నారు. అదేవిదంగా స్మార్ట్ సిటీ పేరు మీద బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దొంగ నాటకాలు ఆడుతున్నాయని అన్నారు. కావున రానున్న మున్సిపల్ ఎన్నికలలో బిఎస్పీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ప్రధానకార్యదర్శి మాకాశి తిరుపతి, ఉశ్శేందుల అరుణ్ కుమార్, మచ్చ సంపత్, మునుగురి నివాస్, కనకం రఘు, సంతోష్, అరెల్లిరాజు, కత్తి సాయి , ముత్తగళ్ల సాయిరాం, బివిఫ్ ప్రభాకర్, మ్యాక సాయి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా పాత ఇనుప సామాన్లు అమ్మిన సర్పంచ్ కార్యదర్శి

నర్సంపేట /ఖానాపురం జనవరి తెలంగాణ పత్రిక





సర్పంచ్ ఎలక్షన్ జరిగి 30 రోజులు కావస్తుంది సర్పంచ్ ప్రమాణస్వీకారం చేసి బాధ్యత తీసుకొని 26 రోజులు అవుతుంది కానీ గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదు కానీ గ్రామపంచాయతీలో ఉన్న సామాన్లు అమ్మడం జరిగిందని అది కూడా పాలకవర్గం అనుమతి లేకుండానే చేశార ని వార్డు మెంబర్ లు జేరిపోతుల అజయ్ కుమార్ , కోరి సప్ప, మద్దూరు బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు...వరంగల్ జిల్లా ఖానాపురం మండలం కొత్తూరు గ్రామ అధికార పార్టీ సర్పంచ్ ఇష్టారాజ్యం..గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా పాత సామాన్లు(స్క్రాప్) శనివారం రోజు పాత ఇనుప సామాన్లు దుకాణంలో అమ్ముతున్న సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి అప్పుడే ధనదాహానికి పాల్పడ్డారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు...గ్రామపంచాయతీ పాలకవర్గ తీర్మానాలు లేకుండా అమ్మడంపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం అంటున్న ప్రజలు.... గ్రామ కార్యదర్శి నీ వివరణ కోరగా గ్రామపంచాయతీ బిల్డింగుకు కలర్ వేయిస్తున్న క్రమంలో అవసరము వచ్చేసమాను మొత్తము పక్కనే ఉన్న సబ్ సెంటర్ బిల్డింగ్ లో వేసాము అవసరం రానివి అమ్ముదామని సర్పంచ్ నేను అనుకున్నాము, గ్రామపంచాయతీ చిన్న రూములు అయినందున సామాను ఉన్న రూములోనే బీసింగ్ పౌడర్ వేయడం వల్ల ఐరన్ పడవతోందని పడేసే స్థితికొచ్చిందని, అవసరం రాని సామాను పంపేమని అధికారి తెలిపారు.

# పదేండ్ల మీ అరాచకాలు ప్రజలు మర్చిపోలేదు

-పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

-మీరు ఏం వ్యాపారాలు చేసి వందల కోట్ల రూపాయల ఆస్తులు.....

-ఎలా సంపాదించారో ప్రజలకు వివరణ ఇవ్వాలని.......

-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని డిమాండ్ చేసిన......

-టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట జనవరి 18 తెలంగాణ పత్రిక



నీ చుట్టు పక్కల ఉన్న నాయకులు చేసిన మట్టి దందాలు, భూ కబ్జాలు, గ్రీన్ ల్యాండ్ ఆక్రమణలు వంటి అనేక అక్రమాలు ప్రజలంతా గమనిస్తున్నారని, నైతిక విలువలు లేని రాజకీయ లబ్ధి కోసం వ్యాఖ్యలు చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపై మండిపడ్డారు.మా ఎమ్మెల్యే మాధవరెడ్డి కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారని అభివృద్ధిని ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని తెలిపారు పదేండ్లు అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా సొంత ప్రయోజనాల కోసం కమిషన్ల కోసం దందాలు చేసి వందల కోట్లను సంపాదించుకున్న మీరు మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురించి మా పార్టీ నాయకులపై మాట్లాడే నైతిక హక్కు లేదని పదేండ్లు మీరు చేసిన అరాచకాలు ఇంకా ప్రజలు మర్చిపోలేదని అన్నారు,ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నర్సంపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బల రమణారెడ్డి, మాదాసి రవి, పంబి వంశీకృష్ణ, మాజీ ఎంపిటిసి చింతల సాంబ రెడ్డి, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు ధోని కీర్తన, బాణాల ప్రసన్న శ్రీను ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఘనంగా నందమూరి తారక రామారావు 30 వర్ధంతి

-తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహనీయుడు నందమూరి తారక రామారావు

-వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ..

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 18:(తెలంగాణ పత్రిక):-

ఈ రోజు మిర్యాలగూడ పట్టణం లో సాగర్ రోడ్డు లో గల మహనీయుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి 30వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ సి.డి. రవికుమార్ తో కలిసి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారణజన్ముడు యుగ పురుషుడు పేదల పెన్నిధి నందమూరి తారక రామారావు అని అన్నారు, వారి 30వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన అన్న ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడు అని తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ప్రాతఃస్మరణీయుడు అని కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, సాగు తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శం అని ఆయన వేసిన బాట అనుసరణీయమని తెలిపారు. అనంతరం పట్టణంలోని జ్యోతి ఆసుపత్రి నందు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ రక్తదానం చేసారు. కార్యక్రమములో ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, జేర్రిపోతుల రాములు గౌడ్, పరిమి రామావతారం, వింజం శ్రీధర్, కునాల గోపాల కృష్ణ, తిరందాస్ విష్ణు, తుమ్మల ఫణి కుమార్, నల్లగంతుల నాగభూషణం, పాతూరి గౌతం, అన్నపర్తి గంగాధర్, మొండికత్తి లింగన్న, సత్యనారాయణ చారి, పెలపోలు హరిబాబు, చిన్నం రమేష్ బాబు, తిరుమల పాలు సురేష్, క్రాంతి, ఉమామహేశ్వర్, ఇండ్ల గణేష్,





శివాజీ, పాతూరి ప్రసాద్‌లి తదితరులు ఉన్నారు.

# కర్ల రాజేష్ హత్యకు న్యాయం చేయాలి

జనవరి 18 (తెలంగాణ పత్రిక) /సూర్యాపేట టౌన్

కర్ల రాజేష్ లాకప్ మృతి ఘటనకు కారకులైన పోలీసులపై, సంబంధిత అధికారులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సూర్యాపేటలోని జే కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ అధ్యక్షత వహించారు. సమావేశానికి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టె జానయ్య యాదవ్ పాల్గొని ఉద్యమానికి పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ కర్ల రాజేష్ మృతి అత్యంత బాధాకరమైన ఘటనగా పేర్కొన్నారు. ఇది కేవలం ఒక వ్యక్తి మరణం కాదని, దళిత--బహుజన సమాజం ఎదుర్కొంటున్న వ్యవస్థాగత అణచివేతకు ప్రతీకగా మారిందన్నారు. ఇలాంటి అమానవీయ ఘటనలు ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్లోనే జరుగుతున్నాయని, అగ్రకులాలకు చెందిన వారిపై ఇటువంటి ఘటనలు అరుదని విమర్శించారు. చట్టాలు బడుగు బలహీన వర్గాలకు ఒకలా, అగ్రకులాలకు మరోలా పనిచేస్తున్నాయనే వాస్తవాన్ని సమాజం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మూడు శాతం కూడా లేని అగ్రకులాల ఆధిపత్యానికి ఓట్లు వేసి, ఎస్సీ--ఎస్టీ--బీసీ--మైనారిటీ వర్గాలు బానిసలుగా జీవించడం తగదని స్పష్టం చేశారు.



బడుగు బలహీన వర్గాలకు నిజమైన న్యాయం జరగాలంటే ఈ వర్గాలన్నీ ఐక్యమై మన ఓట్లు మనవాళ్లకే వేయాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. రాజకీయ చైతన్యం ద్వారానే దోపిడీ వ్యవస్థకు చెక్ పెట్టవచ్చని అన్నారు. కర్ల రాజేష్‌కు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని సమావేశంలో పాల్గొన్న నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా ఇంచార్జి బచ్చలకూల వెంకటేశ్వర్లు, ఎంఎస్పీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇంజం వెంకటస్వామి మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు సీహెచ్ సోమశేఖర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్ మాదిగ, బొజ్జ సైదులు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు యాతకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ మాదిగ, చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, ఎర్ర వీరస్వామి మాదిగ, రవి కిరణ్, కోదాడ ఇంచార్జి ఏర్పూర్ రాజు, కొండపల్లి ఆంజనేయులు, ఎంఎస్ఎఫ్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ నవీన్ మాదిగతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ రాజ్యాధికార పార్టీ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నే మంజుల, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, ప్రధాన కార్యదర్శి మల్లేష్, పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య, ఆత్మకూరు మండల అధ్యక్షుడు బొల్లె సైదులు, నెలచర్ల మధు, పిడమర్తి ఉపేందర్, కోటేష్, గుంటూరు విజయ్, మహేష్, కడియం వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ లు సామాజిక సేవలో ముందు వరసలో వుంటాయి





జనవరి 18 (తెలంగాణ పత్రిక) /సూర్యాపేట టౌన్

వాసవి క్లబ్ లు సామాజిక సేవా కార్యక్రమాలలో ముందు వరసలో వుంటాయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 104 ఎ గవర్నర్ వీరెల్లి సతీష్ కుమార్ అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104 ఎ రీజియన్ 6 లో వాసవి కపుల్స్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో శివసాయి మార్కెటింగ్ సోలార్ ఎనర్జీ వారి సహకారంతో ఆర్ ఇసి బుద్ధ శ్రీనివాస్ గుప్తా కుమారుడు బుద్ధ మహాదేవ గుప్తా పుట్టినరోజు మరియు మౌని అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఆదివారం నాడు సూర్యాపేట కొత్త బస్టాండ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిస్ట్రిక్ట్ వి 104ఎ గవర్నర్ వీరెల్లి సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో వాసవి క్లబ్ ల ద్వారా మహిళకు కుట్టు మిషన్ ల పంపిణీ, స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్యాబినెట్ సెక్రటరీ నూనె కిషోర్ కుమార్ , క్యాబినెట్ ట్రెజరర్ ఉప్పల వెంకటరమణ, ఐఇ సి ఆఫీసర్లు సింగరికొండ రవీందర్ గుండా శ్రీదేవి, ఐపసిలు డిస్టిక్ ఇన్చార్జి (గో సేవ) కలకోట లక్ష్మయ్య , రీజన్ ఆర్ సి జూలకంటి నాగరాజు, రీజియన్ సెక్రెటరీ కలకోట అనిత, వాసవి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ బుద్ధ శ్రవణ్ కుమార్ గుప్త, సెక్రటరీ చల్లా నాగరాజు వాసవి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నింగికేగిసినా ధ్రువతారుడు ఎన్టీఆర్

## – మోతె రాజిరెడ్డి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 18, తెలంగాణ పత్రిక



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 30 వర్ధంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్ లో ఆయనకు నివాళులు అర్పించిన టీడీపీ వేములవాడ అడాహాక్ కమిటీ సభ్యులు ట టి,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు మోతె రాజిరెడ్డి. ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు,సినీ రంగంలో శిఖర స్థాయికి ఎదిగి,రాజకీయాల్లో ప్రజా నాయకుడిగా విశిష్ట గుర్తింపు పొందారు.తన అపార ప్రతిభ,ఆత్మనిబ్బరం ప్రజాసేవా తపనతో సాధించిన విజయాలు ఆయన మరణానంతరం కూడా ప్రజల హృదయాల్లో వెలుగుతూనే ఉన్నాయి.తెలుగు ప్రజలందరి ప్రేమతో “అన్నగారు”గా ప్రసిద్ధి చెందిన స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆరె మల్లేశం,ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో

## ఈ నెల 21 నుంచి ‘సదరం’ శిబిరాలు

శిబిరాల వివరాలు:

| క్రమసంఖ్య | క్యాంపు తేదీ | విభాగం |
|---|---|---|
| 1. 1. | 21.01.2026 (బుధవారం) | మానసిక వైకల్యం – 13 |
| 2 | 21.01.2026 (బుధవారం) | వినికిడి లోపం – 13 |
| 3 | 22.01.2026 (గురువారం) | జనరల్ వైకల్యాలు – 06 |
| 4 | 28.01.2026 (బుధవారం) | ఆర్థోపెడిక్ (ఎముకల సంబంధిత) – 35 |

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , జనవరి 18, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో దాదాపు (జనవరి–2026)లో వివిధ రకాల వైకల్యాలు ఉన్న వారి కోసం ‘సదరం’ (ూాూణూా=జువీ) వైద్య శిబిరాలు నిర్వహించిన అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత వైద్య నిపుణుల సూచనల మేరకు ఆయా విభాగాలకు నిర్దేశించిన తేదీలలో ఈ శిబిరాలు జరగనున్నాయి.శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులు వైద్య ధృవీకరణ పత్రాలు (వైద్య పత్రాలు) మరియు ఎక్స్–రే (శ–రే), ఖణ×ణ అప్లికేషన్ ఫామ్, ఆధార్ కార్డు ఒరిజినల్ మరియు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఫోన్ నంబర్ వీటిని వెంట తీసుకుని అర్హులైన వారు పైన తేదీలలో ఉదయం 09:00 గంటలకు ఆసుపత్రికి చేరుకోవాలని సూచించారు.ఈ మండల అభివృద్ధి అధికారులు (వీూణూాలు) మరియు సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని ప్రజలకు చేరవేసి అవగాహన కల్పించాలని సూచించారు.

# మద్య మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం

జనవరి 18 (తెలంగాణ పత్రిక) /సూర్యాపేట టౌన్



అరైవ్ - అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సూర్యాపేట పట్టణ పోలీసులు ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పట్టణ సిఐ వెంకటయ్య వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని, నేరమని తెలిపారు. జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం మత్తు వల్ల ఎదుటివారి కూడా ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని పోలీసు సూచనలను పాటించాలని అన్నారు. ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో నిత్యం మద్యం మత్తు తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు.